## కొండగట్టులో భక్తుల రద్దీ

- కోనేరులో మురికి నీరు... - ఇబ్బందుల్లో భక్తులు

సూర్య మల్యాల



(వివరాలు 2లో)


# కరీంనగర్ సూర్య



పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

బుధవారం 21 ఫిబ్రవరి 2024 | 11పేజీలు






# నేడే వనదేవతల.. జన జాతర..

సూర్య,కరీంనగర్ రూరల్

- సమ్మక్క-సారలమ్మకు జాతరకు సర్వం సిద్ధం
- రెండేళ్ళకోసారి అతిపెద్ద గిరిజన పండుగ
- నేటి నుండి 24 వరకు జాతర
- ప్రత్యేకంగా 6000 ఆర్టీసీ బస్సులు
- పడిగిద్దెరాజు రాకతో జాతర ప్రారంభం

2లో



# భూకబ్జా కేసులో మరో అరెస్ట్

- మాజీ మంత్రి ముఖ్య అనుచరుడు నందెల్లి మహిపాల్ అరెస్ట్
- కోర్టులో హాజరు, రిమాండ్‌కు తరలింపు
- కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో 8 మందిపై కేసు నమోదు
- నిందితుల్లో మాజీ కొత్తపల్లి తహసీల్దార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి





2లో

## కరీంనగర్ నగరంలో
# భారీ అగ్ని ప్రమాదం

- దగ్ధమైన పూరిగుడిసెలు,ఆస్తి నష్టం
- మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది
- ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే,మేయర్



2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి





# నేడే వన దేవతల .. జనజాతర..

**సూర్య,కరీంనగర్ రూరల్**

మేడారం మహాజాతర నేటి నుంచి మొదలు కానుంది . నట్టనడివి అడవిలో దట్టమైన జనారణ్యంగా రూపాంతరం చెందే అద్భుత సన్నివేశం ఆవిష్కృతం కాబోతున్నది, చూడ కన్నులు చాలని తల్లుల జాతర, ఆదిమ గిరిజన సంస్కృతి నుంచి ఆధునిక సాంకేతికల మేళవింపుదాకా అనేకానేక అజరామ ఘట్టాలను మేడారం తన అమ్మల పొదిలో దాచుకుంటూ కోట్లనుకోట్ల భక్తులకు బంగారంగా విరాజిల్లుతున్న మేడారం జాతర ఎడ్లబడ్ల మీద నుంచి మొదలుకొని హెలిక్యాప్టర్ వరకు సేవల్ని గద్దెల వద్దకు రప్పించుకునే అపురూప ఘట్టానికి నేడే తెరతీయనుంది.

**ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర..**

సమ్మక్క సారలమ్మ జాతర అనేది ములుగు జిల్లా కు చెందిన మేడారం మండలానికి గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర రెండేళ్ళకోసారి వచ్చే ఈ జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన పండుగ జాతర , ఈ జాతర తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందింది . భారతదేశంలో కుంభమేళా తరువాత అత్యధి ,కులు హాజరయ్యే పండుగ ఇదే . వివిధ రాష్ట్రాల నుంచి కోటి మంది హాజరు అవుతారని అంచనా, వరంగల్ నుండి 110 కిలోమీటర్లు ,ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలో మీటర్ల దూరంలో మండలంలో తాడ్వాయి మారుమూల అటవీ ప్రాంతమైన దట్టమైన అడవులు , కొండ కోనల మధ్య ఈ చారిత్రాత్మకమైన ఈ జాతర జరుగుతుంది . సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు , కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా , ఆపదలో ఆదుకునే ఉన్నవారిని కేవలం దేశంలోనే ఆపధ్భాందవులుగా , తెలంగాణలోనే గాక అఖిల భారత ఉన్న మేడారంలో వనదేవతులుగా పూజలందుకుంటున్నా సమ్మక్క,సారక్క జాతరగా దేశంలోనే అతిపెద్ద గిరిజన గణతికెక్కిన జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది . మన రాష్ట్రము నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ , మహారాష్ట్ర , మధ్యప్రదేశ్ , ఒడిషా , చత్తీస్గఢ్ , జార?ండ్ రాష్ట్రాల లక్షల కొద్ది భక్తులు వచ్చి మొక్కులు జాతరను తెలంగాణ నుండి తండోపతండాలుగా చెల్లించుకుం టారు. ప్రభుత్వం 2014 లో రాష్ట్ర పండుగగా గుర్తించింది .

**ఎవరీ సమ్మక్క- సారక్కలు ?**

13 వ శతాబ్దంలో కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాంతంలోని పొలవాసను పాలించే గిరిజన దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను అతని మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజుకిచ్చి వివాహం జరిగింది.ఈ దంపతులకు సారలమ్మ . నాగులమ్మ , జంపన్న అనే ముగ్గురు సంతాపం కలిగారు.రాజ్య విస్తరణ కాంక్షతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తాడు . ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు పారిపోయి అజ్ఞాతవాసం గడుపుతుం టాడు. మేడారాన్ని పాలించే కోయరాజు ' పగిడిద్దరాజు ' కాకతీయుల సామంతునిగా ఉంటూ కరువు కాటకాల పరిస్థితుల కారణంగా కప్పం కట్టలేకపోతాడు, కప్పం కట్టకపోవడం , మేడరాజుకు ఆశ్రయం కల్పించడం , కోయ సార్వభౌమునికి వ్యతిరేకంగా విప్లవ భావాలు కప్పం గిరిజనులలో నూరిపోసి రాజ్యాధికారాన్ని కారణంతో పగిడిద్దరాజుపై ధిక్కరిస్తున్నాడనే ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచి వేయడానికి తన ప్రధాన మంత్రి యుగంధరుడితో సహా మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారం పై దండెత్తుతాడు . సాంప్రదాయ ఆయుధాలు ధరించి పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క , నాగమ్మ , జంపన్న , గోవింద రాజులు వేర్వేరు ప్రాంతాల నుండి గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించి వీరోచితంగా పోరాటం చేస్తారు . కాని సుశిక్షితులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక మేడరాజు , పగిడిద్దరాజు , సారలమ్మ , నాగులమ్మ , గోవింద రాజులు యుద్ధంలో మరణిస్తారు . పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు . అప్పటి నుండి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది . ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్పు తిప్పలు పెడుతుంది . వీరోచితంగా పోరాటం సాగించింది.గిరిజన మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాప రుద్రుడు ఆశ్చర్య చకితుడయ్యాడు. చివరికి శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు దారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుక గుట్టవైపు వెళ్తూ మార్గ మధ్యంలోనే అదృశ్యమైంది.సమ్మక్కను వెదుక్కుంటూ వెళ్ళిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు.కానీ ఆ ప్రాంతములో ఒక పుట్ట దగ్గర పసుపు , కుంకుమలు గల భరిణె లభించింది.దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్ళకు ఒకసారి మాఘశుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు .

**జాతర విశేషాలు ..**

ఫిబ్రవరి 21న బుధవారం కన్నేపల్లి నుంచి సారలమ్మను గద్దెపైకి తీసుకురానున్నారు. అదే రోజు పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజును, కొండాయి గ్రామం నుంచి గోవిందరాజును మేడారం గద్దలపైకి పూజారులు తీసుకొస్తారు. 22న గురువారం చిలకలగుట్ట నుంచి సమ్మక్క తల్లిని తీసుకొచ్చి గద్దెపై ప్రతిష్టిస్తారు.23న శుక్రవారం.. వన దేవతలు గద్దెలపై కొలువుదీరుతారు,అమ్మవార్లు గద్దెల మీద కొలువుతీరిన రోజు నుంచి కోట్లాది మంది గిరిజనులు, గిరిజనేతరులు తమ మొక్కులు చెల్లించుకోవడానికి వస్తారు. పసుపు కుంకుమ లను, వొడి బియ్యాన్ని, బంగారాన్ని (బెల్లం) సమర్పిస్తారు. కోడి పుంజులు, మేకపోతులను బలి ఇస్తారు. సమ్మక్క గద్దె చేరే సమయంలో కోడిపుంజులను గాలిలో ఎగవేసి ఆరగింపు చేస్తారు. 24న శనివారం.. సమ్మక్క, సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు మళ్లీ వనప్రవేశం చేస్తారు.వంశపారంపర్యంగా వస్తున్న గిరిజనులే పూజార్లు కావడం ఈ జాతర ప్రత్యేకత,తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లం) నైవేద్యంగా సమర్పించుకుంటారు. గిరిజన వాళ్ళేకాక అనేక మతాలకు చెందిన ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొంటారు.సుమారు కోటిన్నరకు పైగా జనం పాల్గొనే మహా గొప్ప జాతర ఆసియాలోనే అతి పెద్ద జాతర .

**మేడారం జాతరకు ఏలా చేరుకోవాలి ...**

తెలంగాణలో జరిగే అతిపెద్ద, విశిష్ట గిరిజన జాతర మేడారం సమ్మక్క సారలమ్మల జాతర, దర్శించుకుంటారు ఏలా చేరుకోవాలి. ములుగు, మేడారం జాతరకు కరీంనగర్ జిల్లా నుంచి వచ్చే భక్తులు హుజురాబాద్, పరకాల, వసర, నార్లపూర్ మీదుగా సమ్మక్క - సారక్క గద్దెల దగ్గరకు చేరుకోవచ్చు . అలాగే కరీంనగర్ నుంచి మరో దారిలో కూడా మేడారం చేరుకోవచు. అది కాటారం, భూపాలపల్లి, మంథని, పెద్దపల్లి , బయ్యక్కపేట చేరుకోవచ్చు . అధికారులు వరంగల్ జిల్లా హనుమకొండ నుంచి ప్రైవేట్ సంస్థలు హెలికాప్టర్ల సౌకర్యం కూడా కల్పించనున్నారు.

**కరీంనగర్ జిల్లాలో జాతరలు ...**

కరీంనగర్ జిల్లాలోని రేకుర్తి ,నగునూర్, హుజురాబాద్, వీణవంక, కేశవపట్నం, కొండవల్కల, హుస్నాబాద్ కేశవపూర్, వీణవంక, కేశవపట్నం, మల్యాల తదితర గ్రామాల్లో పెద్ద ఎత్తున సమ్మక్క- సారలమ్మ జాతరలు జరగనున్నాయి .

**ఫిబ్రవరి 21 నుండి 24వ తేదీ వరకు..**

తెలంగాణ కుంభమేళా, ఆసియాలోనే అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన సమ్మక్కసారలమ్మ జాతరకు సర్వం సిద్ధం అయ్యింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను వేగంగా పూర్తి చేస్తోంది ఫిబ్రవరి 21 నుండి 24వ తేదీ వరకు ఈ మహా జాతర జరగనున్నట్టు సమ్మక్క సారలమ్మ పూజారుల సంఘం ప్రకటించింది. జాతరలో భాగంగా 21న సారలమ్మ కన్నెపల్లి నుంచి గద్దెపైకి రానుండగా, 22న చిలకల గుట్ట నుంచి సమ్మక్క గద్దెపైకి రానుంది.23న భక్తులకు అమ్మవార్ల దర్శన కార్యక్రమాలు జరగడం,24న అమ్మవార్లు తిరిగి వనప్రవేశం చేస్తారు.

**ప్రత్యేకంగా 6000 ఆర్టీసీ బస్సులు..**

ఈ జాతరకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు వస్తుంటారు. ఈ నేపథ్యంలో టీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. మేడారం జాతర కోసం ప్రత్యేకంగా 6000 బస్సులను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి మేడారం జాతరకు ఈ ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

# భూకబ్జా కేసులో మరో అరెస్ట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ ధృవపత్రాలు సృష్టించి అక్రమంగా భూఆక్రమణకు పాల్పడ్డందుకు బిఆర్ఎస్ నాయకుడు, కరీంనగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మాజీ మంత్రి ముఖ్య అనుచరుడిగా పేరొందిన కరీంనగర్ పట్టణానికి చెందిన నందెల్లి మహిపాల్‌ను కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పోలీసులు మంగళ వారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మాజీ కొత్తపల్లి తహసిల్దార్ చిల్ల శ్రీనివాస్ తో సహా తొమ్మిది మందిపై కేసు నమోదు చేశారు. వివరాల్లోకి కరీంనగర్ లోని కొత్తపల్లికి చెందిన 15 గుంటల స్థలానికి నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి అక్రమంగా భూ ఆక్రమణకు పాల్పడ్డందుకు చిట్యాల కిష్టమ్మ,గుండ రాజమల్లు,నందలి మహిపాల్, గంగాధర కనకయ్య,నక్క జితేందర్, నక్క పద్మ, తాటిపాముల రాజు, కొత్తకొండ శ్రీను ఏ మైకల్ శ్రీను, చిల్ల శ్రీనివాస్ (మాజీ కొత్తపల్లి తహశీల్దార్) లపై మంగళవారం నాడు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నందు ఎర్రం కనకారెడ్డి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 9 మందిపై Cr. No. 68/2024, పలు ఐపీసీ సెక్షన్ల కింద U/Sec. 467,468,471,420, 386, 506, 120B r/w 34 కేసు నమోదు చేశారు. ఎర్రం కనకారెడ్డి, తండ్రి భూంరెడ్డి అనే వ్యక్తి 2008 వ సంవత్సరంలో సర్వేనెంబర్ 776,777,778 లో 15 గుంటల స్థలాన్ని చిట్యాల కిష్టమ్మ అనే వ్యక్తి వద్ద నుండి రిజిస్టర్ డీడ్ నెంబర్ 2288/2008. ద్వారా కొనుగోలు చేసి ఉన్నాడన్నారు. ఇదిలా ఉండగా దురుద్దేశపూర్వకంగా(A1)చిట్యాల కిష్టమ్మ, (A4)గంగాధర కనకయ్య తో కలిసి మోసపూర్వకంగా ఎర్రం కనకారెడ్డి అనే వ్యక్తి భూమిని కాజేయాలనే దురుద్దేశంతో నకిలీ సేల్ అగ్రిమెంట్ డీడ్ ను (A2) గుండ రాజమల్లు పేరిట సృష్టించారు. ఈ నకిలీ సేల్ అగ్రిమెంట్ డీడ్ ధ్రువపత్రము ఆధారంగా ముందుగా ఎర్రం కనకారెడ్డి పేరిట ఉన్నటువంటి ఒరిజినల్ అగ్రిమెంట్ సేల్ డీడ్ ధ్రువపత్రాన్ని వారికున్న అధికార బలంతో (క్యాన్సిల్) రద్దు చేయించారన్నారు. తర్వాత అట్టి భూమిని (A2) గుండ రాజమల్లు పేరిట రిజిస్టర్ డిడ్ బియరింగ్ నెంబర్ (4637/2016) ద్వారా రిజిస్ట్రేషన్ కాబడిందన్నారు. అట్టి భూమిని తదుపరి (A2) గుండ రాజమల్లు, అనే వ్యక్తి (A5) నక్క జితేందర్ మరియు (A6) నక్క పద్మ లకు అమ్మగా, తరువాత వారినుండి అదే భూమిలో కొంత భాగం (A6)నక్క పద్మ అనే వ్యక్తి తిరిగి (A7)తాటిపాముల రాజు , (A8)కొత్తకొండ శ్రీను ఏ మైఖేల్ శ్రీను అమ్మే ప్రయత్నం చేసిందన్నారు. ఇదిలా కొనసాగుతుండగా బాధితుడు న్యాయంకోసం గౌరవ కోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేసినందున, నందెల్లి మహిపాల్ అనే వ్యక్తి బాధితుడిని పిలిపించి, పిటిషన్ వాపసు తీసుకోవాల్సిందిగా లేనిచో చంపేస్తానని బెదిరింపులకు గురిచేయడమేగాక ఈ పూర్తి సమస్య పరిష్కరించుటకు నాలుగు గుంటల ల్యాండ్ ను తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలని కూడా డిమాండ్ చేశాడన్నారు. తరువాత ఈ నిందితులంతా కలిసి కుమ్మక్కై (%ూ%9) చిల్ల శ్రీనివాస్ ను కలిసి (మాజీ కొత్తపల్లి తహశీల్దార్) అతని సహకారంతో, ఈ భూవివాదం పరిష్కారకోసం కోర్టులో పెండింగులో ఉన్నప్పటికీ, నిందితుల పేరిట మ్యుటేషన్ కూడా చేశాడు. ఇట్టి కేసులో నిందితుడుగా ఉన్నటువంటి నందెల్లి మహిపాల్ ను గౌరవ కోర్టులో హాజరుపరచగా కేసు పూర్వపరాలు పరిశీలించిన గౌరవ మెజిస్ట్రేట్ నిందితుడిగా గుర్తించి 14 రోజుల రిమాండ్ విధించారు. కరీంనగర్ రూరల్ పోలీసులు నిందితుడిని జైలుకు తరలించారు.

# కరీంనగర్ నగరంలో భారీ అగ్ని ప్రమాదం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లో మంగళవారం రోజు ఇందిరానగర్ ఓ ప్రైవేటు హాస్పిటల్ సమీపంలో అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో కొన్ని పూరి గుడిసెలు దగ్ధం కాగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. మంగళవారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థానిక కార్పొరేటర్ ద్వారా విషయం తెలియడంతో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు వెంటనే స్పందించారు. తన ఫోన్ కాల్ ద్వారా అగ్ని మాపక సిబ్బంది తో పాటు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది కి సమాచారం అందించి సహాయక చర్యలకు ఆదేశించారు. నగరపాలక సంస్థ కు చెందిన వాటర్ ట్యాంకర్లను ఘటన స్థలానికి పంపించి ఎగిసి పడుతున్న మంటలను అర్పించారు. ఒక వైపు అగ్నిమాపక సిబ్బంది, మరో వైపు నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది సహాయక చర్యలు చేపట్టడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. అనంతరం మేయర్ యాదగిరి సునీల్ రావు స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు సమాచారం అందించి ఆయనతో కలిసి ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. గుడిసెలు దగ్ధం అయిన బాధిత కుట ుంబ సభ్యులను పరామర్శించి... ప్రమాద ఘటనకు గల కారణాలను తెలుసుకున్నారు. అంతే కాకుండా అగ్ని ప్రమాదం లో ఎవరైనా చిక్కుకున్నారా అనే కోణంలో బాధిత కుంటుంబాలను అడిగి తెలుసుకున్నారు. జరిగిన ఘటన పట్ల విచారణ వ్యక్తం చేస్తూ... ప్రభుత్వం ద్వారా బాధిత కుంటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీస్కుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... కరీంనగర్ ఇందిరా నగర్ లో అగ్ని ప్రమాదం చోటు చేస్కోవడం చాలా బాధాకరమన్నారు. కూలీ చేస్కుంటు జీవనం సాగించే పేద ప్రజలకు ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగేలా చూస్తామని... ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా యంత్రాంగం జరిగిన ప్రమాద ఘటనను ప్రభుత్వానికి తెలిపి వారిగి తగిన ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో అదృష్టావశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. ఈ ప్రమాద ఘటన సహాయక చర్యల్లో నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ సిబ్బంది కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కొండగట్టులో భక్తుల రద్దీ

**కోనేరులో మురికి నీరు... ఇబ్బందుల్లో భక్తులు**

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయు స్వామి వారి సన్నిధానంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజామునుండి స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్ లో బారులు తీరారు సమ్మక్క సారక్క జాతర నేపథ్యంలో శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకొని వెళ్లడం ఆనవాయితీగా వస్తుంది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు ప్రత్యేక వాహనంలో కొండపైకి చేరుకునిశ్రీ ఆంజనేయుస్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకు న్నారు అంతకుముందు భక్తులు కోనేరులో మురికినీరు తో స్థానాలు చేసి ఇబ్బంది పడ్డారుఅధిక సంఖ్యలో భక్తులు రావడంతో కొండపైన గల వై జంక్షన్ వద్ద పార్కింగ్ స్థలం వాహనాలతోనిండిపోయింది తోభక్తులు ఇబ్బంది పడ్డారు దీంతోపోలీస్ యంత్రాంగం టాపిక్ క్లియర్ చేశారు

# గ్రామీణ మహిళలు ఇన్నోవేటర్లుగా ఎదగాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య గన్నేరువరం**

గ్రామీణ మహిళలు ఎంచుకున్న రంగంలో రాణిస్తూ వినూత్నంగా పనిచేస్తూ ఇన్నోవేటర్లుగా ఎదగాలని కలెక్టర్ పమేల సత్పత్తి సూచించారు. మంగళవారం సాయంత్రం గన్నేరువరం మండలం జంగాపల్లి గ్రామంలో కర్ర నర్సవ్వ 5 ఎకరాల భూమిలో సాగు చేస్తున్న గులాబీ, లిల్లీ, చామంతి, డైసీ తోటలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సాగు విధానాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సాగు విధానము ఖర్చులు ఆదాయము తదితర అంశాలను కర్ర నర్సవ్వను అడిగి తెలుసుకున్నారు. గోదావరిఖని, కరీంనగర్ మంచిర్యాల ప్రాంతాల్లో ఉన్న ఫ్లవర్స్





దుకాణాలకు మార్కెటింగ్ చేస్తున్నామని ఆమె వివరించారు. ఈ పూల తోటల సాగుతో మంచి ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం జంగపల్లి గ్రామపంచాయతీలో నాబార్డ్ వారి సహకారంతో మహిళలకు ఫ్లవర్ బొకే తయారుపై ఇస్తున్న శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని అందంగా బోకెలను తయారు చేస్తూఆర్థికంగా ఎదగాలని మహిళలకు సూచించారు. అనంతరం మాదాపూర్ గ్రామంలో కళ్లెం అంజిరెడ్డి సాగుచేసిన డ్రాగన్ ఫ్రూట్ బత్తాయి తోటను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతును పంటల సాగు విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు లాభదాయక పంటలను సాగు చేస్తూ లాభాలు గడించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఓ శ్రీధర్, తాసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో శంకర్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### మానసా దేవి ఆలయంలో కలెక్టర్ పూజలు

గన్నేరువరం మండలం కాసింపేట గ్రామంలో మానస దేవి ఆలయాన్ని మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పమేల సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్ కలెక్టర్ కు స్వాగతం పలికారు. ఆలయ విశిష్టతను ఆమెకు వివరించారు. భారతదేశంలో ఈ ఆలయం రెండవది అని వారు వివరించారు. ఈ సందర్భంగా గర్భగుడిలో కలెక్టరు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ప్రసాదాలు అందజేశారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆలయ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## అర్.బి.వి.అర్.అర్ విజ్ఞాన పరిషత్ ఉమ్మడి జిల్లా న్యాయ సలహాదారుడిగా బేతి మహేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాజా బహద్దూర్ వెంకటరామా రెడ్డి విజ్ఞాన పరిషత్ (రెడ్డి సంక్షేమ సంఘం) కరీంనగర్ ఉమ్మడి జిల్లా న్యాయ సలహాదారుడిగా కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి ని రెడ్డి సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు నరహరి జగ్గా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా న్యాయ సలహాదారుడిగా ఎన్నికైన బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్.బి.వి.అర్.అర్ రెడ్డి సంక్షేమ సంఘం నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిబద్ధతో పని చేస్తానని, అలాగే ఎలాంటి అవినీతికి, అక్రమాలకు తావు లేకుండా ఏదురొడ్డి పోరాడుతూ సంఘ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇదే కాకుండా గతంలో జరిగిన రెడ్డి సంఘం భూముల ఆక్రమణల పై కూడా న్యాయస్థానంలో పోరాడి తిరిగి ఆ భూములను స్వాధినపరుచుకునే దాకా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని బేతి మహేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తూ తన నియామకానికి సహకరించిన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గన్ను మహేశ్వర్ రెడ్డి, దారం జగన్నాథ రెడ్డి, ఎడమ శేఖర్ రెడ్డి, గుజ్జుల రేష్మ, చింతల శ్రీనివాస్ రెడ్డి, రేకులపల్లి రవీందర్ రెడ్డి, ఏడబోయిన శ్రీనివాస్ రెడ్డి, రావుల కిరణ్ రెడ్డి, రాయిరెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురుపై వార్డ్ కౌన్సిలర్ దాడి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని రామన్నపల్లి గ్రామ మూడో వార్డు కౌన్సిలర్ మేడిపల్లి రవి మంగళవారం భూ వివాదంలో ముగ్గురు పై రాడ్డుతో దాడి చేయగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి గ్రామంలోని సర్వే నంబర్ 47 లో కౌన్సిలర్ రవీందర్ అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని అదే గ్రామానికి చెందిన మర్రి మల్లికార్జున్ కొలకాని రవి ప్రసాద్ మేడిపల్లి రమేష్ లు ఆరోపిస్తూ మీడియా సమావేశం నిర్వహిస్తున్నారు సంఘటన స్థలంలో ఉన్న రవీందర్ ఆగ్రహంతో ఇనుప రాడ్డుతో ముగ్గురు పై దాడి దిగారు. ఈ ఘటనలో మర్రి మల్లికార్జున్ తలకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రి తరలించారు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కౌన్సిలర్ ప్రస్తుతం పనులు చేస్తున్న స్థలం లో ప్రభుత్వ భూమి ఉన్నదని 2014లో రవీందర్ భార్య సర్పంచ్ గా ఉన్న సమయంలో అదే స్థలానికి ఇంటి పర్మిషన్ ఇవ్వకుండా అడ్డుకున్నారని ప్రస్తుతం ఆ భూమి తాను కొనుగోలు చేశానని నిర్మాణం చేపడుతున్నాడని ఆరోపించారు ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేపట్టొద్దని అడ్డుకున్నందుకు తమపై దాడి దిగాడని ఆరోపించారు కాగా ఈ విషయంపై రవీందర్ మాట్లాడుతూ తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని గత కొంత కాలంగా వేధిస్తున్నారని తెలిపారు బాధితుల ఫిర్యాదు మేరకు జమ్మికుంట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితున్ని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శించారు కాంగ్రెస్ నాయకుల దాడులు పెరిగిపోతున్నాయని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆదర్శ్ నగర్ పూరి గుడిసెల దహన ఘటనపై అనేక అనుమానాలు..

**- గుడిసెలకు కిరాయి ఎవరు వసూలు చేస్తున్నారు..? వివాదాస్పద స్థలంలో కరెంట్, నీళ్ల సౌకర్యం ఎలా వచ్చింది...?**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని ఆదర్శ నగర్ ప్రాంతంలో దాదాపు 30పూరి గుడిసెలు దగ్ధమైన విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయని, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి , పూరి గుడిసెల నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం ఆదర్శ నగర్ లో అగ్ని ప్రమాదంలోదగ్ధమైన పూరి గుడిసెల ప్రాంతాన్ని బిజెపి శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూరి గుడిసెలు ఉన్న ప్రాంతం భూ వివాదం లో ఉందని, అలాంటప్పుడు గుడిసెలకు కిరాయి ఎవరు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. అలాగే వివాదాస్పద స్థలానికి కరెంటు , నీళ్లు ఏ విధంగా సరఫరా అవుతున్నాయన్నారు. వీటికి అనుమతులు ఇచ్చారా..? లేక ఇల్లీగల్ గా వాడుతున్నారా అనే విషయాన్ని అధికారులు స్పష్టం చేయాలన్నారు. వివాదాస్పద స్థలంలో నివసిస్తున్న నిరుపేదలు మేడారం జాతరకు వెళ్లిన సమయం చూసి భూ కబ్జాదారులు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, ఈ విషయంలో నిజాలను



వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం పోలీస్ యంత్రాంగం పై ఉందన్నారు. ఘటనపై వాస్తవాలను నిగ్గు తేల్చాలని, నిరుపేద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని బిజెపి జిల్లా పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఎర్రం మహేష్, కార్పొరేటర్లు కోలగని శ్రీనివాస్, దుర్శెట్టి అనూప్, పెద్దపల్లి జితేందర్ రాపర్తి ప్రసాద్, బండ రమణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ,కటకం లోకేష్,అనిల్, ప్రసన్న , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుకుంట నుండి అక్రమంగా మట్టి తరలింపు

**- మట్టి లారీలను అడ్డుకున్న మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్**

**సూర్య, వీణవంక**



అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని పలుమార్లు హెచ్చరించి లారీలను అడ్డుకున్న.... మరల అదే పని చేస్తూ మట్టిని తరలిస్తున్న వైనం వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలం ఘన్ముకులలోని తూర్పు కుంట నుంచి 15 రోజులుగా గుత్తేదారులు ఇష్టానుసారంగా మట్టిని తరలించి వీణవంక రోడ్డుకు వాడుతున్నారని గ్రామ మాజీ సర్పంచ్ జున్నుతుల మల్లారెడ్డి, ఉప సర్పంచ్ కొమురయ్య లు అన్నారు. నాలుగు మీటర్ల లోతుతో కుంటలలో మట్టిని పూర్తిగా తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మట్టిని తీసుకెళ్లేది లేదని అడ్డగించి వెనుకకు పంపించిన అక్రమంగా మట్టిని తరలించేవారు ఇరిగేషన్ అధికారుల నుంచి అనుమతి ఉందంటున్నారని తెలిపారు. దీంతో లారీలతో మట్టిని తరలిస్తూ మట్టి తరలించే దానికన్నా ఎక్కువగా తరలిస్తూ తూర్పు కుంటను నాశనం చేస్తున్నారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వీరికి అండగా నిలవడంతో.... ఇష్టారితిన మట్టిని తరలిస్తున్నారు. అనుమతి ఉన్న మీటర్ లోతు తీయాలి కానీ ఇష్టానుసారంగా 5 మీటర్ల కంటే ఎక్కువ లోతు తీస్తున్నారని అన్నారు. మట్టిని తరలిస్తే ఊరుకునేది లేదని, ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మట్టి తిరలింపును ఆపాలని హెచ్చరించారు.

## శ్రీరామా సహిత సత్యనారాయణ స్వామి 20వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ 37వ డివిజన్ రాంనగర్ లోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయం 20వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకుని ఉదయం స్వామి వారలకు విశ్వక్సేన ఆరాధన... పుణ్యహావచనం... పంచసూక్త,మన్యుసూక్త హెూమము... పూర్ణాహుతి... శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి వారి తిరుకళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజలకు కరీంనగర్ డిప్యూటీ మేయర్ దంపతులు చల్ల స్వరూపరాణిహరిశంకర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వారలకు ప్రత్యేక పూజలు నిర్వహించి. మొక్కులు చెల్లించారు. స్వామి వారి దయవల్ల సర్వజనులు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణిహరిశంకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మల్లికార్జున రాజేందర్, ఆలయ కమిటీ చైర్మన్ చల్ల హరికృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ ప్రజలు,డివిజన్ పెద్దలు,మహిళలు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు .

## ఈవీఎం గోదాం తనిఖీ ఆదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కలెక్టర్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తనిఖీ చేశారు. ఈవీఎంల సంబంధించి పలు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. టెక్నికల్ గా ప్రాబ్లమ్ ఉన్న కొన్ని ఈవీఎంలు, వి వి ప్యాడ్స్ ను హైదరాబాద్కు తరలిస్తుండగా, ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. వాటిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సిరాజ్ హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిది సత్తినేని.శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతి నిధి ఎడమసత్యనారాయణ రెడ్డి, సిపిఐ (ఎం )వాసుదేవ రెడ్డి ,ఎం ఐ.ఎం. బర్కత్ అలీ,టిడిపి కళ్యాడపు ఆగయ్య లు పాల్గోన్నారు.

## లక్ష్మి గణపతి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల పరిధిలోని పారువెల్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో 13 వ వార్షికోత్సవం ఉత్స వాలు సందర్భంగా మం గళవారం మానకొం డూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ పలువురు నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించికొన్నారు. అర్చకులు ఆశీర్వాదం ఇచ్చి, చిత్రపటాన్ని అందజేశారు.ఆయన వెంట ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, అలువాల కోటి,అనంతరెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

# వయోదికులచట్ట సవరణ బిల్లును కేంద్రం ఆమోదించాలి

సూర్య జగిత్యాల టౌన్

వయోదికుల పోషణ సంక్షేమ చట్టం 2007 ను కేంద్రము తెచ్చిందని, దానికి చేర్పులు మార్పులు చేసే అధికారం కూడా పార్లమెంటుకే ఉన్నదని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. ఆయన మంగళవారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా కార్యాలయ కౌన్సెలింగ్ కేంద్రంలో వయో వృద్ధుల సంక్షేమ చట్టం ను కేంద్రం సవరించాలి అనే అంశంపై మాట్లాడారు. ఈ చట్టంనకు కొన్ని సవరణలు సూచిస్తు 2019 లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో “సవరణ బిల్లు 2019” ని ప్రవేశ పెట్టగా తమ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసిందన్నారు.అయితే దానిపై ఎలాంటి చర్చ జరుపక సెలెక్ట్ కమిటీకి పంపించి ఇంత వరకు దానిని పార్లమెంటులో తిరిగి ప్రవేశ పెట్టలేదన్నారు. సవరణ బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని రాజకీయాల కతీతంగా అన్ని పార్టీలు మద్దతు తెలుపాల ని కోరారు.తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆదేశాల మేరకు అసోసియేషన్ పక్షాన ఆగస్టు 2023 లో వివిధ మండలాల నుండి 20 వేల



పోస్టుకార్డులను ప్రధానమంత్రికి పంపించామని,. దానిపై ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోలేదన్నారు. సవరణ బిల్లులో ప్రతిపాదించిన కొన్ని కీలక అంశాలను వివరించారు.

1. ప్రస్తుతమున్న పోషణ పరిమితి రు 10000.00 లను తొలగించి అవసరమైన మేరకు పిల్లలు తల్లి తండ్రులకు పోషణ ఖర్చుల క్రింద ఇవ్వాలి.

2. ?తల్లితండ్రుల ఆస్తులను లాక్కొన్నా , వారిని వేదించిన పిల్లలకు జైలు శిక్ష మరియు జరిమాన విదించబడును.

3. ?ట్రిబ్యునల్ / అప్పిలేట్ ట్రిబ్యునళ్ళు ఇచ్చిన తీర్పుల్లో ఏకోర్టులు జోక్యం చేసుకోకూడదు.

ఇంత మంచి సవరణ బిల్లును 2019 నుండి నేటివరకు పెండింగులో పెట్టడం శోచనీయమన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వము. వెంటనే “సవరణ బిల్లు 2019” ని పార్లమెంటులో ప్రవేశ పెట్టి ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన తమ అసోసియేషన్ పక్షాన కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావ్, కొయ్యడ సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శులు బోబ్బాటి కరుణ,రాజ్ గోపాల చారి,దిండిగల విట్టల్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది పి.సతీష్ రాజు,కార్యదర్శి మానాల కిషన్, కోశాధికారి సింగం గంగాదర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి జి.రాజ్ మోహన్, మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సీనియర్ జర్నలిస్టు సౌడాల కమలాకర్, బుగ్గారం అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి లింగయ్య, ఉపాధ్యక్షుడు దుబ్బేశం, సారంగాపూర్ అధ్యక్షుడు గంగారెడ్డి,ఎ ేడి పల్లి అధ్యక్షుడు గోవర్ధన్ రావు, కార్యదర్శి ఎం.డి బురానోద్దీన్, మల్యాల అధ్యక్షుడు ముకుంద దేవరెడ్డి, వివిధ మండల గ్రామాల నాయ కులు దేవేందర్ రావు, ఎం.డి. ఎక్బాల్,న ారాయణ, సయ్యద్ యూసుఫ్,కన్నాపూర్ సుధాక ర్, సంజీవరావు, యాకూబ్ హుస్సేన్,సామ సత్యం రావు, తదితరులు పాల్గొన్నారు.




## రెండు గ్రామాల మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న ఆది

సూర్య మేడిపల్లి/బీమారం



బిమండలంలోని కమ్మరిపేట గ్రామంలోని కొండ మల్లన్న స్వామి జాతర,మన్నేగుడం గ్రామంలోని మల్లికార్జున స్వామి జాతరలో మంగళవారం రోజు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి కృపా కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమాలలో రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంటు లు ఏనుగు రమేష్ రెడ్డి సింగిరెడ్డి నరేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ పిట్టల లక్ష్మి రాజా రెడ్డి,ఎంపీటీసీ రవీందర్ రావు,ఉరుమడ్ల లక్ష్మణ్,బర్కం శేకర్,అంగ లింగం,శశి, తలుక నరేష్, నర్సింగ రావు,మధు,లచ్చా నాయక్,ముంజ కిషన్,రాజేశం గౌడ్,తోగిటి జగదీశ్వర్,గంట గంగారాజం,గంట శంకర్,మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.

## పట్టణాన్ని అత్యుత్తమ పట్టణంగా తీర్చి దిద్దుటకే ఈ బడ్జెట్

-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

సూర్య -కోరుట్ల



కోరుట్ల పట్టణాన్ని అత్యుత్తమ పట్టణంగా తీర్చిదిద్దుటకు ఈ బడ్జెట్ రూపొందించడమైనదని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయం సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అధ్యక్షతన జరిగిన 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆమోదించడం జరిగినది. ఇట్టి సమావేశంలో ఎమ్మెల్యే కె. సంజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వైస్ చైర్మన్ గడ్డమీది పవన,వార్డ్ కౌన్సిలర్స్ మాట్లాడుతూ మన కోరుట్ల పట్టణాన్ని అత్యుత్తమ పట్టణంగా తీర్చి దిద్దుటకు గాను ఈ బడ్జెట్ రూపొందించబడినది అని అలాగే ఎమ్మెల్యేసంజయ్ సహకారంతో మన కోరుట్ల పట్టణం అభివృద్ధి లో రాష్ట్రంలోనే ఉత్తమ స్థానం కలిగి ఉన్నదని రాబోవు రోజుల్లో కూడా ఆదాయ వనరులను పెంచుటకు గాను కౌన్సిలర్స్ ,ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఇట్టి సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి , డి ఈఅభినయ్ , టి పి ఓ ప్రవీణ్ , టి పి ఎస్ రమ్య , జే ఏ ఓ. శివ కుమార్ , మేనేజర్ .రాకేష్ , శానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ , వార్డ్ కౌన్సిలర్స్, కో – మెంబెర్స్ , ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సూర్య కొడిమ్యాల

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని తహసీల్దార్ కార్యాలయం లో నూతనముగా బదిలీ పై వచ్చి తహసీల్దార్ గా భాధ్యతలు చేపట్టిన బడే రాజమణి ని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి పుష్ప గుచ్చం అందించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మండల ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి సేవ చేయాలనీ, పేద ప్రజలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని,విద్యార్థిని,విద్యార్థులకు, యువతి యువకులు, సర్టిఫికెట్ లను తొందరగా అందించాలని ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని కోరారు.తహసీల్దార్ రాజమణి పని తీరు ను పూర్తి స్థాయిలో తెలుసుకొని అభినందించారు. భవిష్యత్ లో కూడా ఈ విధంగా నే పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిడుగు ప్రభాకర్ రెడ్డి, గడ్డం చంద్రమోహన్ రెడ్డి, గోగూరి భూషన్ రెడ్డి, చింతపంటి ఐలయ్య, దూమాల నర్సయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



## బడ్జెట్ మీటింగ్ వాయిద వేయాలి.

- వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ - రఘు

సూర్య జగిత్యాల



జగిత్యాల మున్సిపాలిటీకి సంబందించిన బడ్జెట్ సమావేశం 23 న ఏర్పాటు చేశారని, జగిత్యాల మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న చైర్పర్సన్ పదవి ఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అటు తర్వాతే సమావేశం ఏర్పాటు చేసి బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని 35 వ వార్డ్ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఒక వినతిపత్రం అందజేశారు.మున్సిపల్ లో ఖాళీగా ఉన్న చైర్మన్ పదవి ఎన్నిక కొరకు 24 లోపల సభ్యులకు అందచేసి, 28 న ఎలక్షన్ అదికారి సమక్షంలో ఎన్నిక జరపాలని ఎలక్షన్ కమీషన్ ఇచ్చినందున ఈ బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేసి చైర్మన్ ఎన్నిక జరిపి, కొత్త చైర్మన్ ఆధ్వర్యంలో బడ్జెట్ సమావేశం నిర్వహించాలని ఆమె కోరారు. సభ్యులందరు హాజరు కావాల్సిన అవసరంతో పాటు బడ్జెట్ పై పూర్తి స్థాయి చర్చ జరగాలన్నారు. సమ్మక్క సారక్క జాతర కూడ జరుగుతున్న దృష్ట్యా కొంత మంది జాతరకు వెళ్లే అవకాశం ఉన్న దృష్ట్యా కొత్త చైర్మన్ ఎన్నిక అయిన తరువాతనే బడ్జెట్ సమావేశం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని హనుమండ్ల జయశ్రీ – రఘు జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

## మహిళ సంఘాల యూనిట్ల సందర్శన

సూర్య జగిత్యాల



జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామానికి చెందిన మహిళ సంఘాల సభ్యురాళ్ళు సెర్ప్ బ్యాంక్ లింకేజీ, ఎస్.ఎన్ ద్వారా రుణాలు తీసుకొని జగిత్యాల పట్టణం లో ఏర్పాటు చేసుకున్న వివిధ అదాయాభివృద్ధి కార్యక్రమాల యూనిట్లను జిల్లా టి.సెర్ప్ ఎపిడి సుదీర్ కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ సంఘాల సభ్యులు రుణాలు తీసుకొని మంచి ఆదయాభివృద్ధి యూనిట్లను ఏర్పాటు చేసుకుని ఆర్థిక%శీ%గా నిలదొక్కుకొని ఆదర్శంగా నిలుస్తున్నారని ఇంకా యూనిట్లను విస్తరించుకొనేందుకు ప్రభుత్వ సంస్థల ద్వారా రుణాలు అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో బ్యాంక్ లింకేజీ రుణాలకు సంబంధించి ఇప్పటికే 98% ప్రగతి సాధించినది అని అలాగే రుణాల చెల్లింపు లో 99% తో రాష్ట్రంలో నే మొదటి స్థానంలో ఉన్నదని ఇందుకు కృషి చేస్తున్న సెర్ప్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో వివిధ యూనిట్లు సెల్ పాయింట్,మెన్స్ వేర్,లేడిస్ వేర్,మినీ ఆయిల్ మిల్,టి%ఉ%స్నాక్ పాయింట్,ఫర్నిచర్ తయారీ షాపు తదితర యూనిట్స్ ని సందర్శి%శీ%చి వారి ఆదాయాభివృద్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఏ పి ఎం వి.గంగాధర్, సి.సి. పి.విద్యాసాగర్, వి.ఓ.ఏ. మామత,వి.ఓ.అధ్యక్షురాలు వి.లత ఆయా యూనిట్ల మహిళ సభ్యురాళ్ళు ఉన్నారు.

## గ్రామాలలో చెక్కులు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే

సూర్య, మెట్ పల్లి టౌన్



మండలంలో ని పలు గ్రామాలలో అర్హులైన వారందరికీ 20 లక్షల కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వెల్లుల్ల జగ్గసాగర్ కొండకర్ల కోనరావుపేట గ్రామాలలోని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇరవై లక్షల రెండువేల మూడువందల ఇరవై రూపాయల విలువ గల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణానికి చెందిన నక్క లక్ష్మి కి మంజూరైన డెబ్బై ఐదువేల రూపాయల విలువ గల ఎల్వోసి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారుసాయిరెడ్డి పలు గ్రామాల కు చెందినా సర్పంచులు మరియు ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అదనపు భారం పడే అంశాలను వెంటనే రద్దు చేయాలి

-మున్సిపల్ కౌన్సిలర్ ఆడెపు కమల

సూర్య -కోరుట్ల



మున్సిపల్ బడ్జెట్ పై అదనపు భారం పడే అంశాలను తొలగించాలని మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్ ఆడెపు కమలతోపాటు కాంగ్రెస్ కౌన్సిలర్లు పోడియం వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ బడ్జెట్ మీటింగ్ అంశలు 4,6,10,12 టేబుల్ ఎజెండా అంశం 1 ఇట్టి ఐదు అంశాలు జనరల్ ఫండ్ నుండి దాదాపు 5 కోట్ల రూపాయలు అదనపు భారం అవుతుంది అని అలాగేమున్సిపల్ సిబ్బంది కి మరియు పరిశుద్ధకార్మికుల వేతనాలు 3నెలలు అయినా ఇవ్వడం లేదు అన్నారు. ఈ అంశాలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఆడెపు కమల, ఎంబేరి నాగభూషన్, శీలం జయలక్ష్మి, తిరుమల వసంత, నాజీయ, లొకిని వెంకటేష్, సంగ మాలతి, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్. కమిషనర్ తిరుపతి కి వినతి పత్రం అందించారు.

## మార్కెట్ కి మూడు రోజులు సెలవు

- రైతులు గమనించాలి

సూర్య, మెట్ పల్లి టౌన్:

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కి మూడు రోజులు సెలవు ప్రకటించినట్లు మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వారు తెలియజేశారు. పట్టణంలోని వ్యాపారస్తులు, కమిషన్ ఏజెంట్, హమాలీ, దడువాయి మరియు ఆడకూలీల విజ్ఞప్తి మేరకు మేడారం లో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా గురువారం, శుక్రవారం మరియు శనివారం మూడు రోజులు మార్కెట్ యార్డుకు సెలవు ఇవ్వాలని కోరగా, మార్కెట్ కమిటీ వారు అంగీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతు సోదరులు మూడు రోజులు పసుపు కొనుగోలు జరగవని గమనించి మార్కెట్ కమిటీకి సహకరించగలరని రైతులను కోరారు.

# టెన్త్, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ - ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్..**

**- మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదవ తరగతి పరీక్షలు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





జిల్లాలో టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారు లతో సమీక్షించారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి18 నుంచి ఏప్రిల్ 2 వరకు ఉదయం 9:30 నుంచి 12:30 వరకు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన మేర పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు, ఇంటర్ పరీక్షల కోసం 24, టెన్త్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 45 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్నపత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని, ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతిపక్ష కేంద్రం వద్ద పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## మాదిగశక్తి మండల కన్వీనర్ గా రమేష్ బాబు నియామకం..

**సూర్య పెద్దపల్లి**



మాదిగశక్తి కాల్వ శ్రీరాంపూర్ మండల కన్వీనర్ గా అంకంపల్లి గ్రామానికి చెందిన బోటుకు రమేష్ బాబును మాదిగ శక్తి వ్యవస్థాపకులు సురేందర్ సన్నీ ఆదేశాల మేరకు నియమించినట్లు పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కళ్లెపెల్లి రవి తెలిపారు. ఈమేరకు నియామక పత్రాన్ని మంగళవారం రమేష్ బాబుకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ ఈదునూరి ప్రేమ్ పాల్గొన్నారు.

## మాదిగల జోడో యాత్ర విజయవంతం చేయాలి..

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 23న నిర్వహించనున్న మాదిగల జోడో యాత్రను విజయవంతం చేయాలని మాదిగ జెఎసి జిల్లా అధ్యక్షుడు అక్కపాక సంపత్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం ఏర్పాటు చేసిన మాదిగ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంపత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని , ప్రతి జిల్లాలో మాదిగలను ఐక్యం చేయడానికి మాదిగల జోడో యాత్రను తెలంగాణ రాష్ట్ర తొలిఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ డా. పిడమర్తి రవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21 న హైదరాబాద్ లో యాత్ర ప్రారంభమై పెద్దపల్లికి 23 న చేరుకుంటుందని జిల్లాలోని మాదిగలు, మాదిగ అనుబంధ సంఘాలు, మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోరే సదానందం, కమల్, శ్రీనివాస్, సాయి, వంశీ, గట్టయ్య, సురేందర్ పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి పత్రాన్ని అందజేసిన తాసిల్దార్

**సూర్య - సుల్తానాబాద్**



పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు బిరుదు రాజమల్లు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అసెంబ్లీలో బిరుదు రాజమల్లు కు శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. శాసనసభ నుండి వచ్చిన శ్రద్ధాంజలి పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సతీమణి సుశీల, బిరుదు తనయుడు కోడలు సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత రాధాకృష్ణ, స్వరూప, బిరుదు సంతోష్ కుటుంబ సభ్యులకు తహసీల్దార్ మధుసుదన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ జెడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెగోలం అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లి లో సమ్మక్క సారలమ్మ జాతర పనులు పూర్తి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని హుస్సేన్ మియా వాగు ఒడ్డున నిర్వహించే సమ్మక్క-సారలమ్మ జాతర పనులు పూర్తయినట్లు మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్, ఎంపీటీసీ సుముఖం నిర్మల మల్లారెడ్డి, జాతర ఉత్సవ కమిటీ నాయకులు తెలిపారు. గత 42 ఏళ్ల నుండి హుస్సేన్ మియా వాగు ఒడ్డున వన దేవతల జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఫిబ్రవరి 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించే జాతరకు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తుల కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా విద్యుత్, మంచినీటి, వైద్య ,రోడ్డు ,బస్సు సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ నెల 21 న సారలమ్మ, 22న సాయంత్రం 9 గంటలకు సమ్మక్క గద్దెకు రానున్నారని, 23 న భక్తులు మొక్కులు సమర్పించుట, 25 న వన ప్రవేశం జరుగుతుందన్నారు. సమ్మక్క సారక్క జాతర గత 42 సంవత్సరాల నుంచి పెగడపల్లి హుస్సేన్ మియా వాగు ఒడ్డు న నిర్వహిస్తుమన్నారు. కోరిన కోరికలు తీర్చే దేవతలుగా పెగడపల్లి సమ్మక్క సారక్క లను భక్తులు పూజిస్తారని, జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జాతరను విజయవంతం చేయాలని వారు కోరారు. వెన్నంపల్లి, మంగపేట, కూనారం, గుర్రంపల్లి, మారేడుగొండ తదితర గ్రామాల నుండి వచ్చే భక్తులకు హుస్సేన్ మియా వాగులో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ పక్కన కునారం వెళ్లే రోడ్డుకు కలుపుకొని తాత్కాలిక మట్టి రోడ్డును ఏర్పాటు చేశామన్నారు. సుమారు 50 వేల మంది భక్తులు రానున్నారని వారు తెలిపారు. పెగడపల్లి నుండి సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు రోడ్డు మరమ్మతు కోసం నిధులు మంజూరు చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు, అందుకు సహకరించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్, ఎంపీటీసీ సుముఖం నిర్మల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ నక్కల రాజమల్లు, వివిధ కుల సంఘాల నాయకులు వీరగోని సదయ్య గౌడు ,గోపగొని రాజయ్య గౌడ్ ,చిలువేరు గణపతి ,గట్టు సదయ్య,గోపగొని పర్షరాములు ఆయా కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక

**-అధ్యక్షుడిగా బ్రహ్మాచారి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ విశ్వబ్రాహ్మణ సంఘం, శ్రీ శివ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. 8వ కాలనీ గౌరవ అధ్యక్షులు నాగుల మల్యాల రాజమౌళి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా అయిలాపురం బ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శి గా ధర్మపురి దేవి కిషన్, కోశాధికారి గా కాసుల వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు గా కట్ట భూమయ్య, కొత్తపల్లి పుల్లయ్య, ముల్కొజ్ భరత్, ముఖ్య సలహాదారులు గా గన్మకుల రాజ కుమార్, నరసింహ చారి,ఏర్రోజు రాజ కుమార్, ఉప్పుల వెంకటేశ్వర్లు,సంయుక్త కార్యదర్శిగా కలికోట భూమయ్య, రామగిరి భూమయ్య, రామగిరి రాజు, డాక్టర్ ఈ.రమేష్, కార్యవర్గ సభ్యులుగా పూసాల.సత్యనారాయణ, ఏర్రోజ్ కిరణ్, కే. లక్ష్మణ్, శ్రీమంతుల శంకర్, అనుస్కరి సదానందం, చింతల సదానందం లు ఎన్నికైనారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం..

**- టిపిసిసి అధికార ప్రతినిధి ఉమేష్ రావు.**

**సూర్య పెద్దపల్లి**

అసెంబ్లీ ఎన్నికలలో మాదిరిగానే పార్లమెంటు ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ సత్తా చాటుదామని టిపిసిసి అధికార ప్రతినిధి ఉమేష్ రావు అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ రాజకీయ లబ్ధి కోసమే రామ మందిరాన్ని వాడుకుంటుందని ఆ పేరుతో రాబోయే ఎన్నికల్లో ఓట్లు అడుగుతున్నారని, బిజెపికి ఓట్లు అడిగే నైతికతలేదని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన వెంటనే తెలంగాణలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేసి రాష్ట్రానికి అన్యాయం చేసిన మోడీ సర్కార్ కు రాబోయే ఎన్నికల్లో ఓటు తో గుణపాఠం చెప్పాలని, పదేళ్ల పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రతరమైందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కంపెనీలకు అప్పగించి అన్యాయం చేశారని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పెద్ద పెల్లి స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవడం తథ్యమని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూషణవేన సురేష్ గౌడ్, అక్బర్ అలీ, మస్రత్, బూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, సుభాష్ రావు, బొంకూరి అవినాష్, ఆరె సంతోష్, బాషా, తూముల మహేష్, బొక్కల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లోని మ్యూజియం సందర్శించిన విద్యార్థులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మ్యూజియంను మంగళవారం పెద్ద కల్వల నోబెల్ హై స్కూల్ కు చెందిన 59 మంది విద్యార్థిని, విద్యార్థులు సందర్శించారు. జిల్లా సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన మ్యూజియంను నోబెల్ హై స్కూల్ ఫీల్డ్ విజిట్ లో భాగంగా స్వచ్ఛందంగా విచ్చేసి సందర్శించారు.ఈ సందర్భంగా మ్యూజియంలో ప్రదర్శించిన జిల్లా సాంస్కృతిక చరిత్రను అధికారులు విద్యార్థులకు వివరించారు. మౌర్యుల కాలంలో పర్యటించిన విదేశీ యాత్రికుడు మెగస్తనీసు పేర్కొన్న 30 దుర్గాలలో 3 దుర్గాలు కదంబపూర్, ధూళికట్ట, పెద్దబొంకూర్ వేదికగా పెద్దపల్లి జిల్లాలో ఉన్నాయని, శాతవాహనుల రాజధాని కోటిలింగాలలో లభించిన నాణాలు పెద్దబొంకూర్, దూళికట్టలో కూడా దొరికాయని విద్యార్థులకు వివరించారు. పెద్దపెల్లి జిల్లాలోని ప్రముఖమైన ప్రదేశాల వివరాలను, వాటి చిత్రపటాలను విద్యార్థులకు తెలియజేశారు. 2500 సంవత్సరాల క్రితం నాటి శాతవాహన కాలానికి చెందిన నాణేలు, క్రీస్తు శకం నాల్గవ శతాబ్దం నుంచి ఆరవ శతాబ్దం వరకు తేలుకుంట గ్రామం వద్ద లభించిన విష్ణు కుండినుల నాణాలు, బ్రిటిషర్లు భారత దేశాన్ని పరిపాలించే సమయంలో విడుదల చేసిన నాణేలను విద్యార్థులకు చూపిస్తూ, అప్పటి సాంస్కృతిక, సామాజిక పరిస్థితులను వివరించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వివి ప్యాట్ ద్వారా ఎన్నికల్లో ఓటు వేసే విధానాన్ని, ఎన్నికలలో మనకు నచ్చిన అభ్యర్థి పేరు పక్కన ఉన్న బటన్ నొక్కగానే సౌండ్ వస్తుందని, వివి ప్యాట్ స్క్రీన్ పై మనం ఓటు వేసిన అభ్యర్థి పేరు చిహ్నంతో కూడిన స్లిప్పు కొన్ని సెకండ్ల పాటు కనిపించి డబ్బాలో స్టోర్ అవుతుందని కలెక్టరేట్ సిబ్బంది విజయ్ విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో నోబెల్ హై స్కూల్ ఉపాధ్యాయురాలు బెజ్జంకి రాధిక, విద్యార్థిని, విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రెండో విడత దళిత బంధు నిధులు

**- తిప్పారపు సంపత్**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు రెండో విడత నిధులు త్వరలోనే వస్తాయని, దళితులు ఎవరు అధైర్యపడవద్దని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ ఆగిపోయిన దళిత బంధు నిధులను విడుదలయ్యేలా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా ప్రయత్నం చేశారని అన్నారు. త్వరలోనే వారికి నిధులు విడుదలవుతాయని ఆయన తెలిపారు. దళిత బంధు రెండో విడత నిధులు ఆగిపోవడానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారణమని



ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో గెలవడం కోసం దళిత బంధు రెండో విడత ఆపాదని అన్నారు. కౌశిక్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే తన ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా రెండు సంవత్సరాలు ఉండి దళిత బంధు ఎందుకు పూర్తి చేయాలేదో దళితులకు చెప్పాలని అన్నారు. దళిత బంధు హుజురాబాద్ నియోజకవర్గంలో కమలాపూర్ మండలం పూర్తి చేసి హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట మండలాలు పూర్తి చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటో ఆయనే చెప్పాలనీ అన్నారు. ఈ హుజురాబాద్ నియోజకవర్గం నుండి రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్, బీసీ కమిషన్ చైర్మన్ వకుళభరణం కృష్ణ మోహన్ రావు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిలు ఉన్నప్పటికీ ఒక్క దళిత బంధు పథకానికి పూర్తి చేయలేక పోయారని అన్నారు. విలువలతో కూడిన రాజకీయం చేయాలి తప్పా ప్రతి విషయాన్ని భూతద్దంలో పెట్టి చూడకూడదని అన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లూరి రాహుల్, రాధిక, సమ్మక్క, స్రవంతి, కొంకటి శ్రీనివాస్, భాస్కర్, రమేష్, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 వారి సౌజన్యంతో ఉచిత భోజన వసతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మేడారం జాతర 2024 సందర్భంగా ఆర్టీసీ కరీంనగర్ రీజియన్కు సేవలుఅందించుటకు గాను రాష్ట్రంలోని ఇతర రీజియన్లకు చెందిన సిబ్బందికి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జి మీల్స్ ఆన్ వీల్స్ సంస్థ లయన్ రావికంటి కృష్ణ కిషోర్ చీఫ్ కో ఆర్డినేటర్, లయన్ చింతల కిషన్ పటేల్, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్,హంగర్ రిలీఫ్, లయన్ ఎ రవీందర్ రెడ్డి, కోశాధికారి, లయన్ బి. మల్లారెడ్డి, లయన్ఈగ రాజు, లయన్ లక్ష్మినారాయణ ఆధ్వర్యములో దాదాపు 200 మందికి కరీంనగర్ %--%1 డిపో లో భోజన వసతి ఏర్పాటు చేశారు.ఈ భోజన వసతి వీరికి మరో నాలుగు రోజులు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమము కరీంనగర్ రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత,డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) ఎస్. భూపతరెడ్డి, కరీంనగర్ - 1, 2 డిపోల మేనేజర్లు ఎల్. మల్లేశం, వి.మల్లయ్య స్వయంగా సిబ్బందికి వడ్డించి ప్రారంభించారు.ఇట్టి బృహత్తర కార్యక్రమము ద్వారా ఆర్టీసీ సిబ్బందికి ఉచిత భోజన వసతి కల్పించిన లయన్స్ క్లబ్ జి320 వారికి రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత ధన్యవాదములు తెలియజేశారు.

## పారమిత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**సూర్య,కరీంనగర్ రూరల్**



రాష్ట్రస్థాయి శ్రీనివాస రామానుజన్ గణిత ఒలింపియాడ్ లో పారమిత విద్యార్థులు ప్రతిభ చాటారు,ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి అవార్డులను గెలుపొందిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు మంగళవారం స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించారు,అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అవార్డులు గెలుపొందిన విద్యార్థులలో చవట లక్ష్మీ హాసిని (10వ తరగతి) రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు, పబ్బతి విద్వాన్ (7వ తరగతి), రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు, చవట వెంకట మోక్షిత్ (8వ తరగతి) రాష్ట్రస్థాయిలో 4 వ ర్యాంకు సాధించగా ఆరుగురు విద్యార్థులు జె.శ్రేష్ఠ (6వ తరగతి) , జి.సంతోష్(7వ తరగతి), సి.హెచ్. శ్రీశాంత్ ,కె.అగస్త్య(8 వ తరగతి) , యస్.రూప నిగమ(9వ తరగతి) . యం.సిరిశాంభవి (10వ తరగతి) విద్యార్థులు జిల్లాస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా . డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ , గైడ్ టీచర్ పవన్ సింగతి, గణిత ఉపాధ్యాయులు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- ఓడితల ప్రణవ్**

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణములోని 3వ వార్డులో జరిగిన దాడిన కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వొడితల ప్రణవ్ తీవ్రంగా ఖండించారు.. తప్పు ఎవరూ చేసినా తప్పే దాడి జరిగిన ఘటనపై పార్టీలకు అతీతంగా పోలీసులు సమగ్ర విచారణ జరిపి దోషి ఎవరైనా కటినంగా శిక్షించాలనీ చట్టం ముందు అందరూ సమానులే,చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుందన్నారు సంబంధిత విషయం పై రాష్ట్ర రవాణా శాఖ,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని బద్నాం చేయడానికి,చేసేలా కొంత మంది సోషల్ మీడియాలో తప్పుడు వీడియోలు ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇలాంటీ అసత్య ప్రచారాలు ఎవరు చేసినా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడి లో గాయపడిన మల్లయ్యను స్వయంగా ఫోన్ ప్రణవ్ మాట్లాడారు. జరిగిన ఘటనపై పూర్తి విచారణ జరిపి న్యాయం జరిగేల చూస్తానని,గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరిన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో భూ కబ్జాలపై విచారణ చేపట్టే విధంగా అధికారులను కోరనున్నట్లు తెలిపారు.

## జాతర పనులు పరిశీలించిన చైర్మన్ కమిషనర్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపురం లో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను మంగళ వారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు కమిషనర్ యండి ఆయజ్ పరిశీలించారు పట్టణ పరిధిలో ఉన్న జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని వారికి తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు వీరి వెంట ,వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి ,స్థానిక కౌన్సిలర్ పాతకాల రమేష్ సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ డైరెక్టర్ తిరుపతి రావు పలువురు కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## సమిష్టి కృషి తోనే పట్టణాభివృద్ధి

**సూర్య, కోరుట్ల టౌన్:01**

నాయకుల సమన్వయం, సమిష్టి కృషితోనే పట్టణం అభివృద్ధి చెందుతుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం సమావేశ మందిరంలో చైర్ పర్సన్ అన్నం లావణ్య అధ్యక్షతన 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని అత్యుత్తమ పట్టణంగా తీర్చి దిద్దుటకు గాను ఈ బడ్జెట్ రూపొందించబడినదని, అందరి సహకారంతోనే మన కోరుట్ల పట్టణం అభివృద్ధి లో రాష్ట్రంలోనే ఉత్తమ స్థానం కలిగి ఉన్నదని, రాబోవు రోజుల్లో కూడా ఆదాయ వనరులను పెంచుటకు గాను కౌన్సిలర్స్, ప్రజలు సహకారం అందించాలని కోరారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ను అందరు సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి, %ణఎ.జు.జు% అభినయ్, టిపిఓ ప్రవీణ్, రమ్య, శివ కుమార్, మేనేజర్ రాకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, వార్డ్ కౌన్సిలర్స్, కో -ఆప్షన్ మెంబెర్స్ మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ దంపతులకు ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో కల్వచర్ల గ్రామ మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకట రమణా రెడ్డి దంపతులను మంగళవారం రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ అవరణంలో గౌడ సంఘం సభ్యులు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. సర్పంచ్ హయాంలో ఆలయానికి చేసిన అభివృద్ధి పనులు తెలియజేస్తూ సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కాట రాజేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు ముత్యం సతీష్ గౌడ్, వీరవెని రాయమల్లు గౌడ్, బూరుగు భూమయ్య గౌడ్, కాట శంకర్ గౌడ్,విరవేని శ్రీనివాస్ గౌడ్, కాట మల్లయ్య గౌడ్,కాట రాజేందర్ గౌడ్, మల్యాల మోహన్ గౌడ్,మల్యాల గణపతి గౌడ్,బొల్లాపల్లి కృష్ణ గౌడ్,బూరుగు సదానందం గౌడ్, జవాజి శ్రీనివాస్ గౌడ్, తాటి సురేష్ గౌడ్,బొనగాని శ్రీనివాస్ గౌడ్, బొల్లపల్లి లక్ష్మణ్ గౌడ్, గడ్డం సంపత్ గౌడ్, ముత్యం నాగరాజు గౌడ్, ఆరేల్లి ప్రవీణ్ గౌడ్, బత్తిని సంపత్ గౌడ్,బొనగని సతీష్ గౌడ్, మెడగని రాంబాబు గౌడ్, బొమ్మ వెంకటేష్ గౌడ్,పురెళ్ళ అనిల్ గౌడ్,గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామంలో సిసి రోడ్ పనుల పరిశీలన

**సూర్య, మెట్ పల్లి టౌన్**



మండలంలోని వేంపేట్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రత్యేక నీదుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు పనులను మంగళవారం రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పరిశీలించారు. అనంతరం గ్రామ అధికారులు కృష్ణారావు దృష్టికి ప్రభుత్వ పాఠశాలలోని మరమ్మత్తుల గురించి తీసుకుపోయారు. దానికి వెంటనే కృష్ణారావు స్పందించి నిధులు మంజూరయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ పుల్ల శేఖర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లూరి సురేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు వెల్మల రాజారెడ్డి, సీనియర్ నాయకులు ఏలేటి శంకర్ రెడ్డి, ముస్కుశంకర్ రెడ్డి, పెంటపర్తి శ్రీనివాస్, ఏలేటి రమేష్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గోపా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని రవీంద్ర జూనియర్ కళాశాలలో మంగళవారం గోపా(గౌడ ఆఫీషల్స్%ఊ% ప్రొఫెషనల్స్) నూతన క్యాలెండర్ 2024 నూ అవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు సుద్దాల రాజేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పుల్ల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి కోటగిరి అరుణ్ గౌడ్, కోటగిరి విక్రమ్ గౌడ్, జుంగుల వెంకటేష్ గౌడ్, పుల్ల సౌజన్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నత్త నడకన సాగుతున్న రోడ్డు పనులు

**- దుమ్ముతో అవస్థలు పడుతున్న వాహనదారులు - జాతర సందర్భంగా ప్రజలకు తప్పవు తిప్పలు**

**సూర్య, వీణవంక:**

నిత్యం వేలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే వీణవంక మండల కేంద్రంలో 4 లైన్ ల రోడ్డు పనులు పూర్తి చేయకపోవడంతో వాహన దారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వివరాల ప్రకారం..... వీణవంక పోలీస్ స్టేషన్ నుండి నర్సింగాపూర్ వరకు 4 లైన్ ల రోడ్డు పనులు చేపట్టి చాలా కాలం అవుతుంది. రోడ్డును వెడల్పు చేసి కంకర పోసి వదిలిపెట్టడంతో దుమ్ముతో వాహన దారులు, రోడ్డు పక్కన ఉండే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నేటి నుండి జరిగే శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతర కోసం వేలాది భక్తులు, ప్రజలు రానున్న నేపథ్యంలో వారికి తప్పవు తిప్పలని చర్చించుకుంటున్నారు జాతర నేపథ్యంలో కనీసం రోడ్డుపై నీళ్లు చల్లి దుమ్ము లేవకుండా చేయాలని కోరుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి నాలుగు లైన్ల రోడ్డు పనులు నాణ్యతతో చేపట్టి



త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉత్సాహంగా జగిత్యాల ఆల్ఫోర్స్ విద్యార్థుల వీడ్కోలు ..

## - పాల్గొన్న విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి

**సూర్య జగిత్యాల అర్బన్:**

విద్యా చాలా కీలకమైనదని ఉత్తమ జీవితాన్ని అందించేందుకు పునాది వేస్తుందని తద్వారా స్నేహపూర్వకమైన జీవితాన్ని కొనసాగించవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాలలోని శివ వీధి, కృష్ణ నగర్లోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో జోష్ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరు అయి మాట్లాడారు. ముందుగా చదువుల తల్లి సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాలవేసి సాంప్రదాయంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కఠోర శ్రమతో ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయులు సూచించిన విషయాలను సమగ్రంగా సాధన చేసి విజయానికి చేరువ కావాలని మరియు మార్గదర్శకంగా కొనసాగించాలని ఉత్తమంగా ఉండాలని ఉద్బోధించారు.



ప్రతి విద్యార్థి తప్పనిసరిగా బాల్య దశను నుంచే ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను అనుసరిస్తూ ఉత్తమంగా ఉండాలని కోరారు. ఉపాధ్యాయులు వారి యొక్క కృషి వెలగట్టలేనిదని, ఆల్ఫోర్స్ విద్యాసంస్థలో విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రోత్సాహం అందించడంలో పాటు పారితోషకాలు కల్పించడం జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులకు ఆనవాయితీగా వస్తున్నటువంటి వీడ్కోలు వేడుకలు విద్యాసంస్థల్లో సాంప్రదాయంగా కొనసాగుతున్నదని అదే సంప్రదాయాన్ని నేడు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఉత్తమంగా బోధనలు అందించినందుకు జాతియ అంతర్జాతీయ పరీక్షల గురించి తెలియజేసినందుకు పదవ తరగతి విద్యార్థులు విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. అహర్నిశలు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు తోటి స్నేహితులతో భావాలను పంచుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి హై లో హైలైట్స్ సరే మధు మాధవ కృష్ణ స్నేహం కావాలి మనకు స్నేహం బంధం కొనసాగించాలని ఉన్నప్పు సొగసు చూడతరమా నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




## నూతన ఎంపీడీవోను కలిసిన యువజన సంఘం నాయకులు..

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీవో జయశీల ను మంగళవారం కలిసిన జిల్లా యువజన సంఘం నాయకులు. ఆమెకు పూల గుచ్చం అందజేసి శాలువతో సన్మానించారు. జిల్లా యూవజన సంఘాల అధ్యక్షులు అమిరిశెట్టి భూమిరెడ్డి, నల్లాల రాజేందర్, యువజన సంఘాల నాయకులు అక్కెనపల్లి లింగయ్య, కోరపు శేఖర్, కోలాపూర్ చిరంజీవి, గజ్జెల సతీష్ ,బొడ్డు రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి మున్సిపల్ ప్రత్యేక సమావేశం

**సూర్య మెట్ పల్లి టౌన్**

మెట్ పల్లి పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక సమావేశం జరిగింది. 2024-25ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనాల బడ్జెట్ ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ మరియు అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు.ఈ సమావేశంను చైర్ పర్సన్ రాణవేణి సుజాత సత్యనారాయణ అధ్యక్షతన జరుగగాకోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు గౌరవ కౌన్సిలర్లు, కోఆప్షన్ మరియు కమిషనర్ఆధ్వర్యంలో బడ్జెట్ సమావేశం జరిగింది. అంచనా బడ్జెట్ ప్రారంభ నిలువ 13.29 లక్షలు 24,25 అంచనాదాయం గ్రాట్స్ కలుపుకొని 1876. 25 మొత్తం అంచనా వ్యాయం ఆదాయము 1889.54 లక్షల బడ్జెట్ దీనిని కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.

## నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లో బుధవారం రోజు పలు గ్రామాలలో ఒక కోటి అరవై ఒక లక్షల రూపాయల సీసీ రోడ్లు, డ్రైనేజీల తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేయనున్నారు.మండలం లోని సూరంపేట గ్రామం లో ఉదయం 11:30, గంటలకు మున్నూరు కాపు కుల సంఘం భవనం ప్రారంభోత్సవం చేసి సీసీ రోడ్డు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 12:00 గంటలకు కోనాపూర్ గ్రామం లో సీసీ రోడ్లు శంకుస్థాపన చేసి మధ్యాహ్నం 1:00 గంటలకు డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామం లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు.1:30 గంటలకు సంద్రాలపల్లి గ్రామం లో సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేయనున్నారు. సంద్రాలపల్లి గ్రామం లో భోజనం చేయనున్నారు. మధ్యాహ్నం 2:00 గంటలకు కొడిమ్యాల గ్రామం లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు.2:30 గంటలకు కొండాపూర్ గ్రామం లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు.3:00 గంటలకు బొల్లంచెరువు గ్రామం లో సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేస్తారు.3:30 గంటలకు రామకిష్టాపూర్ గ్రామం లో సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేస్తారు.సాయంత్రం 4:00 గంటలకు చెప్యాల గ్రామం లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు.4:30 గంటలకు పూడూరు గ్రామం లో సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేస్తారు.5:00 గంటలకు నమిలికొండ గ్రామం లో సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేస్తారు.

## మేడారం జాతరపై నమూనా జడ్పీ సమావేశం

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మండలంలోని యుపిఎస్ రేవెల్లి పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ముల్కల కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మేడారం జాతర సందర్భంగా "పర్యావరణహితంగా జాతర" అనే అంశంపై నమూనా జడ్పీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులే అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, వాటిలో వాడే రసాయనరంగుల్లో కార్మియం,సీసం దాతువులు ఆరోగ్యానికి హానిచేస్తాయని, ఇవి భూమిలో ఇంకిపోకుండా ఉండడమే కాకుండా భూసారనన్ని దెబ్బ తీస్తాయని, ప్రతి ఏడాది రెండు మిలియన్ల పక్షులు సముద్ర జీవులు ప్లాస్టిక్ సంచల వల్లే చనిపోతున్నట్లు నిర్ధారించి ప్లాస్టిక్ వాడక నివారణ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను గుర్తించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, అరుణశ్రీ,విజయలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇల్లంతకుంటలో వనదేవతల జాతరకు సిద్ధం.

### - నేటి నుండి 24 వరకు జాతరోత్సవాలు.

**సూర్య. ఇల్లంతకుంట**

మండల కేంద్రమైన ఇల్లంతకుంటలో వన దేవతలైన సమ్మక్క సారలమ్మల జాతర కు అన్నీ విధాలా సౌకర్యాలను కల్పిస్తూ మహోత్సవాలకు సిద్ధం చేసినట్లు జాతర ఉత్సవ నిర్వాహణ కమిటీ తెలిపింది.నేటి నుండి 24 వరకు జాతర మహోత్సవ కార్యక్రమాల వివరాలు నేడు (బుధవారం) రాత్రి 10 గంటలకు సారలమ్మ గద్దె కు వచ్చుట,మిద్దె రాములు శిష్య బృందంచే ఒగ్గు కథ,22 న ఉదయం 5.30 గంటలకు సమ్మక్క గద్దెకు వస్తుంది.అనంతరం భక్తులు మొక్కుబడులు సమర్పించే కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి.ఇప్పటికే గత వారం రోజుల నుండి గ్రామాల్లో సమ్మక్క సారలమ్మ ల దేవతలకు భక్తులు కోరిన కోరికలు తీర్చుకునే ఎత్తు బంగారం(బెల్లం), ఎదురు కోళ్లతో మొక్కులు సమర్పించుకున్నారు. అంగరంగ వైభవంగా కొనసాగే జాతర లో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొంటారని,విద్యుత్ దీపాలు,మంచి నీటి సౌకర్యం,వైద్య%శీ%, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు.మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు సౌకర్యాలను పరిశీలించి, ఏర్పాట్లపై కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ముందస్తుగా ఎస్సై.కే.ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి భద్రతకు సన్నద్ధం అవుతున్నట్లు చెప్పారు.

## గాలిపల్లి లో ఈ నెల 24,25 న ఉమ్మడి జిల్లా స్థాయి టోర్నమెంట్.

**సూర్య. ఇల్లంతకుంట**

మండలంలోని గాలిపల్లి గ్రామంలో ఈతరం యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24,25 తేదీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం లో క్రీడలు 24 న ఉదయం 10 గంటలకు ప్రారంభమై, రెండో రోజు ముగింపు కార్యక్రమం ఉంటుందని,గెలుపొందిన విజేతలకు కబడ్డీ, వాలీబాల్ ప్రథమ రూ.15వేలు,ద్వితీయ రూ.10 వేలు,తృతీయ రూ.5 వేల ను క్యాష్ ప్రైజ్ లతో పాటు స్విల్డ్ లను అందజేయనున్నట్లు తెలిపారు.

**గాలిపల్లి టోర్నమెంట్ కు రావాలని ఆహ్వానం.**

మండలం లోని గాలిపల్లి గ్రామంలో ఈనెల 24,25 తేదీల్లో నిర్వహించే ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ,ఎంపిపి వూట్కూరి వెంకటరమణారెడ్డి, జడ్ పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఎస్సై కే. ప్రశాంత్ రెడ్డి, మండల స్థాయి అధికారులకు కలిసి హాజరు కావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేస్తూ కోరారు.ఈతరం యువజన సంఘం అధ్యక్షులు, సలహాధారులు, సభ్యులు వున్నారు.

## విద్యార్థులను పరీక్షలకు మానసికంగా సన్నద్ధంకే టాలెంట్ టెస్ట్.

### - ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ అభినందనీయం. ఎంపిపి.

**సూర్య. ఇల్లంతకుంట**



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్ట్ విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసేందుకు, విద్యార్థులలో పోటీతత్వాన్ని నెలకొల్పేందుకు, రానున్న పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు, టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని ఎంపిపి ఉట్కూరి వెంకటరమణారెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని రహీఖాన్ మోడల్ స్కూల్ లో ఎస్ ఎఫ్ ఐ టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాన్ని అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని, మానసికంగా దృఢంగా తయారయ్యేందుకు ఇటువంటి టాలెంట్ టెస్ట్ లు ఉపయోగపడతాయని, ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ అభినందనీయమన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్ టెస్ట్ విజయవంతం అయ్యిందని జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నిర్వహించే టాలెంట్ టెస్ట్ ను ఉపయోగించుకున్నారని రానున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసి వారి లోపల ఉన్న భయాన్ని పోగొట్టేందుకే ఎస్ఎఫ్ఐ ప్రతి సంవత్సరం ఇలాంటి టాలెంట్ టెస్ట్ పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తుందని ఇట్టి పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పెండెల ఆధిత్య పాఠశాల ప్రిన్సిపాల్ మధుకార్,నాయకులు బుత్కురీ అమర్,ఎలుక సన్ని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## సమగ్ర కుల జనగణన తీర్మాణం చరిత్రత్మాక ఘట్టం

### - రేవంత్, పొన్నం, కవ్వంపెల్లి ల చిత్ర పటాలకు క్షీరాభిషేకం

**సూర్య. ఇల్లంతకుంట**

శాసన సభలో సమగ్ర కుల జన గణన తీర్మానం ఆమోదం చరిత్రాత్మక ఘట్టమని కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బిసి సెల్ అధ్యక్షులు ఎలగందుల ప్రసాద్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర బి.సి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ లకు బి.సి. సంఘాల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ, వారి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిది పసుల వెంకటి, ఫిషరీష్ చైర్మన్ జెట్టి మల్లేశం, మైనార్టీ అధ్యక్షులు జమాల్, టౌన్ అధ్యక్షులు మామిడి నరేష్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కాసుపాక రమేష్, బడుగు లింగం, నెరేళ్ళ విజేయ్, ఎలుక అనిల్ కుమార్, ఒగ్గు రమేష్, ముజఫర్ పాల్గొన్నారు.



# వెన్నంపల్లిలో ఘనంగా శ్రీమత్స్యగిరింద్రస్వామి కళ్యాణం..

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి దంపతులు.. - పెద్ద ఎత్తున హజరై కళ్యాణన్ని తిలకించిన భక్తులు..**

**సైదాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామి వారిగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలోని స్వయంభూ శ్రీమత్స్యగిరింద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలలో బాగంగా స్వామి వారి కళ్యాణంను ఆలయ కమిటీ అధ్యక్షుడు కంది రాజిరెడ్డి మంగళవారం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ప్రతిమలను అర్చక





బృందం పూలమాలలతో అందంగా అలంకరించి కళ్యాణానికి ముస్తాబు చేశారు. గ్రామ ప్రత్యేక అధికారి గిరీష్ బాబు, గ్రామపంచాయితీ కార్యదర్శి పోరెడ్డి నరేందర్ రెడ్డిలు స్వామి వారికి గ్రామపంచాయితీ తరపున పట్టు వస్త్రాలను, తలంబ్రాలను ఆలయానికి తీసుకువచ్చారు. ప్రతి సంవత్సరం అనవాయితి ప్రకారం బేతికల్ గ్రామ వాస్తవ్యులు రాములు,లక్ష్మణ్,దేవదాస్, దామోదర్ దంపతులు పట్టు వస్త్రాలు తీసుకు వచ్చారు. వందలాది భక్తుల మధ్య అర్చకుల మంత్రోచ్చరణల మధ్య స్వామి వారి కళ్యాణాన్ని వైభంగా నిర్వహించారు. ఎంపీపీల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట రెడ్డి పత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసం తోషాలతో ఉండాలని, పంటలు బాగపండాలని స్వామి వారికి భక్తులు మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు కంది రాజిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ లు ఆబ్బిడి పద్మ రవీందర్ రెడ్డి,కొత్త రాజిరెడ్డి,ఆవునూరి పాపయ్య, సమ్మక్క సారక్క కమిటి గౌరవ అధ్యక్షులు సారబుడ్ల రాజిరెడ్డి,కంది ప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు మారు పాక తిరుపతి, పైడిపెల్లి ఆరవింద్, నిరంజన్ రెడ్డి, కొంపెల్లి యుగేందర్ రెడ్డి, కారోబార్ ఐత రాజెందర్ తోపాటు చూట్టు పక్కల గ్రామాల ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## తోటి డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 కు చెందిన ప్రైవేట్ డ్రైవర్ లక్కాకుల శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా మంగళవారం అధికారులు,సూపరవైజర్లు, కార్మికులు, తోటి కోటి డ్రైవర్లు తమ వంతుగా ఆర్థిక సహాయం అందించారు. రూ.50 వేలు జమ చేసి పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఈ ఫిక్స్ డిపాజిట్ పత్రాన్ని ఆదివారం పేట గ్రామంలో వారి కుటుంబ సభ్యులకు అందజేసి, తమ ఉదారతను చాటారు. ఈ కార్యక్రమంలో తోటి డ్రైవర్లు మిల్కూరి శ్రీనివాస్, తాళ్లపల్లి సంతోష్,గుర్రాల అశోక్, పోస్ట్ మెన్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ తల్లి బోనాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామంలో ఎల్లమ్మ తల్లి బోనాలను గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రేపటినుండి సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కానున్న సందర్భంగా ప్రతి జాతరకు ముందు గ్రామంలో గౌడ కులస్తులు ఎల్లమ్మ బోనాల ఉత్సవాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అదేవిధంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పులతో చివసత్తులు పూనకాలతో ఎల్లమ్మ తల్లి వద్దకు చేరి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తమ పిల్లాపాపలను చల్లంగా చూడాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం పెద్ద మనుషులతో పాటు జాతర కమిటీ చైర్మన్ ఉయ్యాల అశోక్, అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉయ్యాల సుమన్, ఎంపీటీసీ గూడేపు జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు పుప్పాల నాగార్జున రావు, సిరికొండ కొమురయ్య, మాజీ ఎంపిటిసి పోచాల సదానందం, జాతర కమిటీ వైస్ చైర్మన్ మూల రాజు, కోశాధికారి కెక్కెర్ల రాజమల్లు, అభివృద్ధి కమిటీ కోశాధికారి రామిడి వెంకట్ రెడ్డి,కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉయ్యాల నరేష్, ఉయ్యాల రాజసాబ్, తిప్పని తిరుపతి, పుల్లూరి సదానందం, పుల్లూరి రాజయ్య, పుల్లూరి రవికుమార్, పుల్లూరి సాగర్, సిరికొండ అశోక్, ఉయ్యాలసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క జాతర ఏర్పాట్ల పరిశీలన

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ లోని రంగనాయకుల గుట్ట వద్ద జరిగే శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతర ఉత్సవ పనులను మంగళవారం అధికారులు సందర్శించి పరిశీలించారు. హుజురాబాద్ తహాశీల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ చందు, హుజురాబాద్ సిఐ బొల్లం రమేష్ లు జాతర పనుల ప్రగతిపై సమీక్ష జరిపారు. కావలసిన పనుల గురించి వివిధ శాఖల అధికారులతో చర్చించారు. మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య సిబ్బందిని ఇచ్చి పనులు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క - సారలమ్మ కమిటీ చైర్మన్ మూగల రాజిరెడ్డి, డైరెక్టర్లు కుర్ర శ్రీనివాస్, మిడిదొడ్డి రాజు, గడ్డం రాఘవేంద్ర, సురకంటి తిరుపతి రెడ్డి, సుంకరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి హుజురాబాద్ మండల ఇంచార్జీగా ఇల్లందుల రమేష్

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం జూపాక గ్రామానికి చెందిన ఇల్లందుల రమేష్ మంగళవారం బిఎస్పి జిల్లా అధ్యక్షుడు మేకల రవీందర్, బిఎస్పి అసెంబ్లీ అభ్యర్థి పల్లె ప్రశాంత్ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వాసాల రమేష్ నియమించారు. హుజురాబాద్ మండలంలో బహుజన పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, ప్రజా సమస్యలపై బహుజన పార్టీ తరపున ముందుండి పోరాడుతానని అన్నాడు. తన నియమాకానికి సహకరించిన బీఎస్పీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రమేష్ నియామకం పట్ల తన స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్ యూ సెమిస్టర్ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల ప్రభంజనం.

**- విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ యాద రామకృష్ణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఇటీవల ప్రకటించిన శాతవాహన యూనివర్సిటీ మొదటి, తృతీయ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో స్థానిక రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి యూనివర్సిటీ స్థాయిలో విజయదుందుభి మోగించారు. ప్రథమ సెమిస్టర్ %దీూ౩% లైఫ్ సైన్స్ విభాగంలో బత్తుల శరొన్ 9.41, %దీ.షశీఎ% విభాగంలో సైమా తహరిమ్ 9.18, ఆడెపు హరిని రాజ్ 9.0 సాధించి యూనివర్సిటీలో ప్రథమ స్థానాన్ని సాధించారు. తృతీయ సెమిస్టర్ విద్యార్థులు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచినారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, పీజీ కళాశాల ప్రిన్సిపల్ వెంకట రమేష్, అధ్యాపక బృందం మరియు సిబ్బంది అభినందించారు.

## నూతన కమీషనర్ కు శు భాకాంక్షలు తెలిపిన పేట భాస్కర్

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల మున్సిపల్ నూతన కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన బట్టు తిరుపతిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ తో కలిసి పలు అంశాలపై చర్చించారు. పట్టణంలో పలు విభాగాలలో పని చేసిన అనుభవాలతో పట్టణాన్ని శుభ్రంగా తీర్చిదిద్దీ ఆక్రమ నిర్మాణాలపై కొరడా దులిపించాలని రాష్ట్రంలోనే కోరట్లను ప్రప్రథమ స్థానంలో నిలుపాలని కోరినట్లు పేట భాస్కర్ తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మణ్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శనిగారపు రాజేష్, ఉపాధ్యక్షుడు శనిగారపు నరేష్, ప్రధాన కార్యదర్శి మోర్తాడ్ రాజశేఖర్, కోశాధికారి చిట్యాల ప్రభాకర్, నాయకులు చిట్యాల లచ్చయ్య,తాళ్లపల్లి రాజ్ ,తెడ్డు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదాలు జరగకుండా రోడ్ జంపర్లు వేయాలని వినతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బొమ్మకల్ గ్రామంలో ఫ్లై ఓవర్ వద్ద లారీతో ఢీకొని ఒక యువతి దుర్మరణం చెందడం జరిగింది. ఇలాంటి ప్రమాదాలు మల్లీ జరగకుండా ఉండాలని కరీంనగర్ రూరల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షహానవాజ్ R&B S. E అధికారిని కలిసి, బొమ్మకల్ గ్రామంలోని చల్మెడ నుండి ఫ్లై ఓవర్ వరకు రోడ్ జంపర్లు వేయాలని కోరుతూ లేఖ సమర్పించారు. వీరితో కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఇమ్రాన్ ఉన్నారు.

## రైతులకు ఎరువుల పై అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని కోర్కల్ క్లస్టర్ పరిధిలో రైతు వేదిక భవనంలో రైతులకు సమగ్ర ఎరువుల యాజమాన్యంపై ఏవో గణేష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటలో ఎక్కువ మోతాదులో వాడటం వలన తెగుళ్లు, చీడపీడలు ఆశించి వరి పంటలో దిగుబడులు తగ్గుతున్నాయని, కావున రైతులు ఎరువులను సమపాళ్లలో వాడాల్సిందిగా సూచించారు. అంతేకాకుండా పీఎం కిసాన్ పథకంలో ఈ - కేవైసీ చేసుకొని రైతులందరూ వారి వారి గ్రామాల క్లస్టర్ ఏఈఓ ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో గణేష్, ఏఈఓ అచ్యుత్, రైతులు పాల్గొన్నారు.

## సమ్మక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మార్వో, ఎంపీడీవో

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను మంగళవారం ఎమ్మార్వో తిరుమల్ రావు, ఎంపీడీవో శ్రీధర్ లు పరిశీలించారు. జాతరకు వచ్చే ప్రజలకు సకల సౌకర్యాలు అయిన త్రాగునీటి సౌకర్యం, విద్యుత్, మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించారని, జాతర సమయంలో వైద్య సదుపాయం కూడా అందుబాటులో ఉంటుందని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాతర కమిటీ చైర్మన్, అధికారులు పనులు పూర్తి చేశారని అన్నారు. వన దేవతలకు భక్తులు ఇబ్బందులు లేకుండా మొక్కులు చెల్లించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాంబాబు, కమిటీ సభ్యులు మాదాసి సునీల్, చిట్టి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క జాతరలో పర్యావరణ సుస్థిరత పై అవగాహన

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఎలబాకలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా పర్యావరణ సుస్థిరత, నిబద్ధత అను అంశం పై అవగాహన నిమిత్తం పాఠశాలలో మాక్ పర్యావరణ జిల్లా పరిషత్ సమావేశం విద్యార్థులతో నిర్వహించారు. దీనిలో భాగంగా జాతర సమయంలో జంతు, పక్షి వ్యర్థాలు శుభ్రం, ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ నియంత్రణ, వసతుల సౌకర్యాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. అంజి రెడ్డి, ఉపాధ్యాయ బృందం వి. పావని, వేణు, సతీష్ కుమార్, సత్యం, రామస్వామి, సాబీర్ ఖాన్ పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను నిర్వహించిన విధానంను అందరూ అభినందించారు.

## కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందజేసిన రంజిత్

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణనూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మోహన్ ని మర్యాదపూర్వకంగా కలిసి మంగళవారం పుష్పగుచ్ఛం అందజేసిన బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఆర్మూర్ రంజిత్. అనంతరం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ మరియు పోచయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉత్సాహంగ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ

**సూర్య మల్లాపూర్**



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు మంగళవారం వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అలీమోద్దిన్ మాట్లాడుతూ.. విద్యార్థులు 10వ తరగతిలో జిల్లా స్థాయి ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎంపీ బండి సంజయ్ దాతృత్వం...

## - అగ్ని ప్రమాద బాధితులకు నిత్యవసర వస్తువులు అందించిన ఎంపీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని ఆదర్శ నగర్ ప్రాంతంలో అగ్ని ప్రమాదానికి గురైన దాదాపు 30పూరి గుడిసెల బాధిత కుటుంబాల పట్ల ఎంపీ బండి సంజయ్ కుమార్ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఘటనపై ఎంపీ బండి సంజయ్ కుమార్ చలించి పోయారు. అక్కడి నిరుపేద కుటుంబాల కోసం కరీంనగర్ బిజెపి శ్రేణుల ద్వారా అవసరమైన నిత్యావసర వస్తువులు, వంట పాత్రలను ఇతర సామాగ్రిని మంగళవారం రాత్రి అందించారు. గుడిసెలు దగ్ధమై నిలువ నీడ లేక ఉన్న కుటుంబాల కోసం అండగా నిలవాలని , ఆయా కుటుంబాలకు ఇంటి సదుపాయం కలిగే వరకు వారికి ఉదయం మధ్యాహ్నం రాత్రి వేళల్లో భోజన సదుపాయం అందించాలని బీజేపీ శ్రేణులకు ఆయన సూచించారు . కార్యక్రమంలో బాస సత్యనారాయణ, దుబ్బల శ్రీనివాస్, గుగ్గిల రమేష్, రాపర్తి ప్రసాద్, కటకం లోకేష్ , దురుశెట్టి సంపత్ , ఎండీ ముజిప్, ఉప్పరపల్లి శ్రీనివాస్, అనిల్, ప్రసన్న, అవుదుర్తి శ్రీనివాస్, శివరాజ్ , బషీర్.కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్, బండ రమణారెడ్డి, రాపర్తి విజయ, పెద్దపెల్లి జితేందర్ , నాగ సముద్రాల ప్రవీణ్.మునిగంటి కుమార్, బండారు గాయత్రి , బల్వీర్ దళితులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.





## విద్యుత్ తీగలు తగిలి రైతు మృతి

**సూర్య ఎండపల్లి**

అడవి పందుల నుండి రక్షణ కోసం తాను పెట్టిన విద్యుత్ తీగలే అతనికి చావుకు కారణము అయిన సంఘటన ఎండపల్లి మండలం సూరారం గ్రామంలో మంగళ వారం జరిగింది. సీఐ రాం నర్సింహా రెడ్డి, ఎస్సై రాపల్లి ఉమా సాగర్ తెలిపిన వివరాల ప్రకారం సూరారం గ్రామానికి చెందిన చెల్పూరి రాజేశం(53) రైతుకు 5 ఎకరాల వ్యవసాయ భూమి లో వరి, మొక్క జొన్న సాగు చేసేవారని తెలిపారు . గుట్టలు దగ్గరగా ఉండడంతో అడవి పందుల కోసం జే వైరు తో పంట చుట్టూ రక్షణ గా ఏర్పాటుచేసి వాటికి విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేశారు.రాత్రి సమయంలో విద్యుత్ పెట్టి ఉదయం పూట తీసివేసేవాడు ఆ రైతు, అని తెలిపారు.పంటకి నీరు పెట్టడానికి మంగళ వారం ఉదయం 6 గంటలకే వెళ్లగా విద్యుత్ కనెక్షన్ తీసివేయడం మరచిపోయాడని, ప్రమాద శాత్తు విద్యుత్ వైరు కాలికి తగిలి అక్కడికక్కడే మృతి చెందాడ నీ,మృతుడి భార్య చేల్పూరి భాగ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ, ఎస్సై లు తెలిపారు.ఈ సంధర్భంగా సీఐ రాం నర్సింహా రెడ్డి మాట్లాడుతూ వన్య ప్రాణుల నుండి పంటలని రక్షించడానికి రైతులు విద్యుత్ తీగలకు బదులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు.

## కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందజేసిన రంజిత్

**సూర్య, మెట్ పల్లి టౌన్**

పట్టణనూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మోహన్ ని మర్యాదపూర్వకంగా కలిసి మంగళవారం పుష్పగుచ్ఛం అందజేసిన బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఆర్మూర్ రంజిత్. అనంతరం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ మరియు పోచయ్య పాల్గొన్నారు



## గంగ పుత్రుల ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి ఉత్సవాలు.

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలో భీష్మ ఏకాదశి సందర్భంగా గంగాపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఇటిక్యాల రోడ్ 8వ వార్డ్ లో గంగపుత్రుల పితామహులు భీష్మని పథకాన్ని ఎగురవేసి ఘనంగా భీష్మ ఏకాదశి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు తోపరాపు రవీందర్ మాట్లాడుతూ మన పూర్వీకులచరిత్రని మరువద్దు అని గంగాదేవి పుత్రులుగా భీష్మ వంశ వారసులుగా గంగపుత్రులు మన కులానికి అదృష్టంగా భావించాలి అని సభ్యులనుద్ధేసించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కల్లేడ సునీత మండల గంగపుత్ర యువజన అధ్యక్షుడు కల్లేడ ధర్మపురి,ఫిషర్ మెన్ యూనియన్ అధ్యక్షులు సురేష్, సభ్యులు మహేష్, రంజిత్, కిరణ్, గంగాధర్, అశన్న,రమేష్,రాజు,గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి

## - సేవాలాల్ మహారాజ్ బాటలో నడవాలి - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**



గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని,గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం అజ్మీర తండా గ్రామంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ చూపిన మార్గం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. సంత్ సేవాలాల్ ఆశయాలు, ఆదర్శాలు ముందుకు తీసుకుపోవాలన్నారు.గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అనంతరం నిమ్మపల్లిలో ఇటీవల మృతి చెందిన చిలుక వరుణ్ కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఎగ్లాస్పూర్ కోనరావుపేట గ్రామాలలో పర్యటించి గ్రామంలో అభివృద్ధి పనుల పై గ్రామస్తులతో మాట్లాడి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్,కాంగ్రెస్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి,మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, జిల్లా నాయకులు చందనగిరి గోపాల్,గొట్టే రుక్మిణి,చేపూరి గంగాధర్, కచ్చకాయల ఎల్లయ్య,రాస రవీందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుతోపాటు కల్చరల్ ఆక్టివిటీస్ లో సత్తా చాటాలి

### - ఎస్ఐ ఆంజనేయులు

**సూర్య కోనరావుపేట**

విద్యార్థులు చదువుతోపాటు కల్చరల్ యాక్టివిటీస్ లో సత్తా చాటాలని ఎస్సై ఆంజనేయులు సూచించారు.మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్కళాశాలలో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ డే 16వ వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. చదువుతో నే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని,కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.విద్యార్థినిల నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భూమేష్, శ్రీనివాస్ ,సుధాకర్, కనకయ్య,అశోక్,రమేష్ ఝాన్సి లక్ష్మి,ప్రసాద్,వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బొట్లవనపర్తి గ్రామనికి చెందిన బొంగాని నవీన్ నిరుపేద కుటుంబంకు చెందిన వారు. వారి తండ్రికి గత మంగళవారం రోజున ఆక్సిడెంట్ అయింది. ఆపరేషన్ కోసం సుమారు 4 లక్షల దాకా ఖర్చు అవుతుంది. నిరుపేద కుటుంబమైనా వారికి ఆర్థిక స్తోమత లేనందువలన ఆపరేషన్ కోసం అయ్యే ఖర్చు కోసం దాతలు సహాయం చేయాలని కోరుతున్నారు. కావున సహాయాన్ని అందించండనికి వచ్చే దాతలు బొంగాని నవీన్ ఫోన్ పే. 9963432620 నెంబర్కు పంపవల్సిందిగా కోరుతున్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో అంతరాయం

**సూర్య బోయినపల్లి**

కేవి మల్లారం సబ్ స్టేషన్ నుండి వచ్చే 33 కేవీ నంది కమాన్ ఫిడేర్ లైన్ రోడ్ వెడల్పు పనుల సందర్భంగా బుధవారం విద్యుత్ అంతరాయం. బోయినపల్లి మండలంలో వెంకటరావుపల్లి సబ్ స్టేషన్ పరిధిలో వెంకటరావుపల్లీ ,మల్లాపూర్, మానువాడ, నర్సింగాపూర్, కొత్త పేట, కొదురుపాక, వర్ధవెల్లి , నీలోజిపల్లి గ్రామాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ ప్రశాంత్ తెలిపారు.

## ఎల్లమ్మ బోనాలు,పట్నాలు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని కిష్టంపేట్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండగ కార్యక్రమంలో ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. వారి వెంట పార్టీ నాయకులు, గౌడ సంఘం నాయకులు,గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల పై అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని కోర్కల్ క్లస్టర్ పరిధిలో రైతు వేదిక భవనంలో రైతులకు సమగ్ర ఎరువుల యాజమాన్యంపై ఏవో గణేష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటలో ఎక్కువ మోతాదులో వాడటం వలన తెగుళ్లు, చీడపీడలు ఆశించి వరి పంటలో దిగుబడులు తగ్గుతున్నాయని, కావున రైతులు ఎరువులను సమపాళ్లలో వాడాల్సిందిగా సూచించారు. అంతేకాకుండా పీఎం కిసాన్ పథకంలో ఈ - కేవైసీ చేసుకొని రైతులందరూ వారి వారి గ్రామాల క్లస్టర్ ఏఈఓ ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో గణేష్, ఏఈఓ అచ్యుత్, రైతులు పాల్గొన్నారు.

# ఆదివాసి ఎరుకల తెగను పట్టించుకోని ప్రభుత్వం

**- తెలంగాణ ఎరుకల సంఘం**

**సూర్య, హుజురాబాద్**



ఆదివాసి ఎరుకల తెగను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఇటీవల జరిగిన అసెంబ్లీ లో ఆదివాసి ఎరుకల గురించి ఎందుకు మాట్లాడలేదు బహిరంగ ప్రకటన చేయాలని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకినీ రాజు అన్నారు . మంగళవారం హుజూరాబాద్ లో ఆయన మాట్లాడుతూ... గిరిజనులు అంటే ఆదివాసులు మాత్రమే కాదని ఆదివాసి తెగల ఎస్టి అని ఇతర తెగలతో పోల్చుకుంటే ఆదివాసి ఎరుకల తెగ జీవితాలు బ్రతుకులు దుర్భరంగా మారిపోతున్నా యన్నారు. రాజ్యాంగం అవలంబించినప్పటినుండి నేటి వరకు రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు అధికారులు కేవలం గిరిజనులు అంటే లంబాడి, కోయ గోల్డ్ తెగలకు మాత్రమే అధిక ప్రాధాన్యత ఇచ్చి వారు అభివృద్ధికి తోడ్పడు తున్నారని ఇది ఎంతవరకు సమన్యాయం అవుతుందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాజకీయ పార్టీలు తెలంగాణ సమాజానికి ముఖ్యంగా ఆదివాసి గిరిజన సమాజానికి ఆదివాసి ఎరుకల తెగ ఒకటి ఉన్నదన్నది మర్చిపోవడం చాలా బాధాకర మన్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా వచ్చే నిధులు గిరిజనుల పేరుతో నాలుగైదు కులాలకు మాత్రమే అధిక నిధులు ఖర్చు చేస్తూ ఆదివాసి ఎరుకల తెగ జీవితాలకు ఏమాత్రం ఖర్చు చేయడం లేదని అందులో ఆదివాసి ఎరుకల తీగ కు ఇప్పటివరకు ఎన్ని నిధులు ఖర్చు పెట్టారు అసలు ఎందుకు గుర్తు పెట్టుకోవడం లేదు అర్థం కావడం లేదన్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివాసి గిరిజనులను మాత్రమే గుర్తుంచుకొని... ఆదివాసి ఎరుకల తెగను మరిచిపోయారని అన్నారు. ఒక్కసారి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ఆలోచన సరళిని మార్చుకొని ఎస్టీ కార్పొరేషన్ కు ప్రకటించిన నిధులతో తెలంగాణ ఎరుకల జాతిని ఆదుకోవాలని ఆయన కోరారు. గతంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎరుకల జాతి జీవితాలను బాగుపరిచేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి పలు రకాలుగా ఆదుకున్నారని, దళిత బంధు కూడా వర్తింపజేయడం జరిగిందని ఆయన అన్నారు.

## కుల గణన తీర్మానం హర్షణీయం

**- బిసి నాయకుడు, కుమార స్వామి**

**సూర్య మంథని రూరల్**



రాష్ట్ర శాసన సభ లో కుల గణన తీర్మానం చేయడం హర్షణీయం అని మంథని మండలం కాకర్ల పల్లి గ్రామానికి చెందిన బిసి నాయకుడు, సిటీ కేబుల్ ఎండీ కన్నెబోయిన కుమార స్వామి యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ చిరకాల స్వప్నమైన %దీజ% కుల గణనను, రాష్ట్ర శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం పొందడం సంతోష కరమని అన్నారు. అన్ని కులాలకు వారి సంఖ్యని బట్టే ప్రభుత్వ ఫలాలు అందడం కులగణనతో సాధ్యమవుతుందని విశ్వసించి కులగణనకు ముందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇందుకు అన్ని పక్షాల సహకారాన్ని కూడగట్టిన ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు బీసీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



మండలంలోని తాటిపల్లి ముత్యం పేట బల్వంతపూర్ సర్వాపూర్ లంబాడిపల్లితక్కలపల్లి మాడంపల్లి మల్యాల నూకపల్లి రామన్నపేట రాంపూర్ మద్దుట్ల రాజారం మా నాల గొర్రె గుండం గ్రామాల లో1.50 వ్యయంతొ చేపట్టినపలు అభివృద్ధి పనులను మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ బల్వం తపూర్ లంబాడి పల్లి మాజీ సర్పంచ్ లు గడికొప్పుల రమేష్ కట్కూరితిరుపతి తాటిపల్లితక్కలపల్లిఎంపీటీసీ లు మరాటి సంజన మల్లికార్జున్ ఆగంతపు రవళివంశీ కాంగ్రెస్ నాయకులు వెల్మలక్ష్మారెడ్డి ముత్యాల నర్సింహారెడ్డి కట్కం వినయ్ శ్రీకాంత్ దిండు ప్రవీణ్ కుమార్ శనిగారపుతిరుపతి సుల్తాన్ సుదర్శన్ వెల్మ కృష్ణారెడ్డిమర్రి లక్ష్మణ్ తాళ్ల హరినాథ్ మరాటి గంగారెడ్డి గుడేటి సంతోష్ ముప్పారపు సాగర్ తోట్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- ప్రత్యేక అధికారి పుష్పలత**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం కోరం గ్రామంలో ప్రత్యేక అధికారి తాసిల్దార్ పుష్పలత పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మంగళవారం గ్రామం లోని శానిటేషన్ ,వాటర్ ట్యాంక్‌లను పరిశీలించారు.వేసవిలో గ్రామస్తులకు నీటి ఇబ్బందులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆమెతో పాటు కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## రైతు సంఘాలు ఐక్యతగా ఉంటేనే రైతులు అభివృద్ధి చెందుతారు

**- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్**

**సూర్య హుజురాబాద్ రూరల్**



మండలం సింగపూర్ రైతు వేదిక లో హుజురాబాద్ రైతు ఉత్పత్తిదారుల పరస్పరసాయ సహాయక సంఘం యొక్క వార్షిక సమావేశం నిర్వహించబడినది ఇందులో భాగంగా సంఘం యొక్క ఆర్థిక నివేదిక సంఘం సాధించిన లాభం గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ హాజరై ప్రస్తుత పరిస్థితులలో రైతు సంఘాల యొక్క ప్రాముఖ్యతను దానివల్ల ఉండే లాభాలను రైతులకు వివరించారు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు వరి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులకు వివరించారు కార్యక్రమంలో ఏసంగి పంట కాలంలో క్షేత్ర సంఘర్షణలో వరిలో కాండం తలుచు పురుగు అగ్గి తెగులు కాండం కుళ్ళు రోగాలను గుర్తించడం జరిగింది వాటి నివారణకు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు అగ్గి తెగులు నివారణకు ట్రైసోక్లోజల్ 75% 140 గ్రాములు ఒక ఎకరాకు కాండం కుళ్ళు నివారణకు వాలి డైమసిన్ 300ml ఎకరానికి కాండం తొలుచు పురుగు నివారణకు కరో జిన్ 80 ml కార్బో ఫ్యూర్ ఆన్ 3 గుల్కలు 10కేజీ ఎకరాకు లేదా కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 50% ఎస్పీ 400 గ్రామ్ ఎకరాకు కలిపి పిచికారి చేయాలని వివరించారు ఈ సమావేశానికి డిడిఏ ఎఫ్ టి సి శత్రు నాయక మండల వ్యవసాయ అధికారి సునీల్ రెడ్డి సభ్యులు యాదవ రెడ్డి ఎంసీఎక్స్ మేనేజర్ వెంకట్ ఏ ఈ జి ఉజ్మ నిషాత్ సింగపూర్ తుమ్మనపల్లి మాందారెడ్డి పల్లి గ్రామ రైతులు హాజరయ్యారు

## ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి..

**- మున్సిపల్ కమిషనర్ వెంకటేష్.**

**సూర్య పెద్దపల్లి**



పర్యావరణానికి మానవాళికి నష్టం కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల వెంకటేష్ తెలిపారు. పట్టణంలోని పలు దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించి సింగల్ యూస్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులను విక్రయిస్తున్న దుకాణ యాజమానులకు జరిమానాలు విధించారు. మళ్లీ పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని వ్యాపార సముదాయాలు సింగిల్ యూస్ కవర్లను నిషేధించాలని బట్ట, పేపర్ కవర్లను వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలియజేశారు. 120 మైక్రాన్ల కన్నా ఎక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లని వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, జూనియర్ అసిస్టెంట్లు సురేందర, రమాకాంత్, అనిల్, నరేష్, లక్ష్మి నర్సయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు, కంప్యూటర్ ఆపరేటర్ నవీన్, బిల్ కలెక్టర్ రాజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధులు మంజురు కేటాయించాలి

**సూర్య జూలపల్లి**



మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి సహకరించాలని బిజెపి నాయకులు కంకణాల జ్యోతిబస్ పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావును కోరారు.మంగళవారం శివపల్లిలో ఎమ్మెల్యే నివాసంలో కలిసి పెద్దాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సహకరించాలని ఎస్సీ కాలనీ నుండి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి ఆలయ దారికి,గ్రామంలో మురుగు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట జూలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,అల్లాడి శేఖర్,పెసరు స్వామి తదితరులు ఉన్నారు

## గౌడ కులస్తులకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం

**సూర్య,రాయికల్**



గౌడ కులస్తులకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మండలంలోని కిష్టంపేట గ్రామంలో ఎల్లమ్మ బోనాలు జాతర మహోత్సవం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురాతన కాలం నుండి ఈత తాటి కల్లు ఆరోగ్యానికి మంచిదని,తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో గౌడ కుల వృత్తికి ప్రభుత్వం కృషి చేసింది అని అన్నారు. సంఘం భవనాలు,ఎల్లమ్మ తల్లి భవన కమ్యూనిటీ హాల్ లకు నిదులు మంజూరు చేయటం జరిగింద నీ ఆయన అన్నారు.రాష్ట్రము లో 4 కోట్ల ఈత తాటి మొక్కలు నాటామని,4 లక్షల ఈత తాటిమొక్కలు జగిత్యాల నియోజకవర్గములో నాటడం జరిగింది అని అన్నారు. కిష్టంపెట్‌లో గతంలో మొక్కలు నాటి,బోర్ వేయటం జరిగింది అని అన్నారు.చెట్టు ఎక్కి కల్లు గీయటం అనేది చాలా సాహసోపేత మైన వృత్తి అని గౌడన్నలకు అండగా ఉంటామని అన్నారు.ఎక్సైజ్ సర్కిల్ ను ధర్మపురి నుండి జగిత్యాల కి మార్చామని అన్నారు.నేడు గౌడన్నలకి 50 ఎండ్ల కే 2వేల పెన్షన్ ఇస్తున్నాం అని దేశం లో ఎక్కడా లేదని అన్నారు. వేసవి లో భూగర్భ జలాలు తగ్గి ఈత తాటి వనాలు ఎండిపోయే ప్రమాదం ఉందని,ప్రభుత్వం చెరువులు, కుంటలు నింపే ప్రయత్నం చేయాలి అన్నారు. అనంతరం ఎల్లమ్మ తల్లి పట్నాలు, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వరూప గోపి, ఎంపీటీసీ సారిక గంగాధర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిలుక శ్రీనివాస్, జగిత్యాల రూరల్ ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుపతి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ సురేష్, గౌడ సంఘం నాయకులు భూమా గౌడ్, కృష్ణ గౌడ్, భూషణం గౌడ్, సత్తయ్య, సురేష్ గౌడ్, శంకర్, నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా మంచి మార్గంలో నడవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామ ంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులచె పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలు , ఆడపిల్లలని పుట్టనిద్దాం... ఎదగనిద్దాం.... చదవనిద్ధం, బేటీ బచావో... బేటి పడావో అని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది. యువత చెడు మార్గం పట్టకుండా మంచి మార్గంలో నడవాలని, నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో, అనారోగ్యాలతో చాలామంది యువత మరణాలపాలవుతున్నాని, తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని అన్నారు. నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని, తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో అమలవుతున్న రెండు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, కోండ్ర వెంకన్న గౌడ్, ఇల్లందుల మల్లేష్ గౌడ్, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, జిన్న, రమా, కన్నూరి రేణుక, కట్కూరి శ్రీవల్లి, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## చదువుతో పాటు వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తహెర్ హుసేన్**

**సూర్య మంథని రూరల్**



విద్యార్థులు చదువుతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తాహెర్ హు సేన్ అన్నారు. మంగళవారం స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ తరవాత చదువును ఆపివేయకుండా కొనసాగించాలన్నారు. మహిళలు కచ్చితంగా ఉన్నత చదువులు చదివితే ఎంతో ప్రయోజనం చేకూరుతుం దన్నారు. నేటి ఈ బాలికలే భావి తరాలకు దిక్సుచిగా నిలవలన్నారు. ప్రిన్సిపాల్ సయ్యద్ ససలీం మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న ఎంతో మంది నేడు మంచి స్థానాల్లో నిలిచారన్నారు. స్థానికంగా ఉన్న కళాశాలలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. పలు క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, శశాంక్, తిరుపతి, తిరుమల్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, కొమురయ్య, మానస, దీపా రాణి, రజిత, సిబ్బంది శ్రీనివాస్, రాజయ్య, సుజాత, అర్జయ్య, పద్మ , చందు పాల్గొన్నారు.